నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
బుధవారం డిసెంబర్ 11, 2024 www.navatelangana.com



'నవతెలంగాణ' కథనానికి స్పందన
లీకేజీ పైపులకు మరమ్మత్తులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో పైపులైన్ల లీకేజీల ద్వారా వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని అధికారులు స్పందించి వృధాగా పోకుండా మరమ్మత్తులు చేయించి నీటిని కలుషితం కాకుండా చేశారు. వృధాగా మిషన్ భగీరథ నీరు శీర్షికతో 'నవతెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి ఎంపీఓ రవి, పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్‌లు స్పందించి పగిలిన పైపులైను నీరు వృధాగా పోకుండా మరమ్మత్తు చేయించారు.

ఆశ వర్కర్లలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి
ముందస్తు అరెస్టులపై ఖండన

నవతెలంగాణ- కాశిబుగ్గ



ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టులు చేయడాన్ని రామస్వామి ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ఆశా వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవిని ఇంతేజర్ గంజ్ పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆశా వర్కర్లు ఎంతో కష్టపడి ప్రతిరోజు గ్రామాలలో, పట్టణాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. కాని ప్రభుత్వం ఇచ్చే జీతం ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తున్నారని, ఆ సమస్యలు తీర్చాలని ఆశావర్కర్లు గత మూడు సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలపై ఉద్యమిస్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేయడాన్ని రామస్వామి తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి నెలకు రూ.18వేల జీతం ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇచ్చి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశ కార్యకర్తలకు నెలసరి వేతనం రూ.18 వేలకు పెంచి ఇస్తామని హామీని ఇచ్చిన ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని ఆశా కార్యకర్తలు వెల్లడించారు. ఈసందర్భంగా ఆశ కార్యకర్తలను మంగళవారం ఉదయం ఎస్సై సీహెచ్ రఘుపతి ముందస్తు అరెస్టు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీ మరిచిందని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ధర్నాకు వెళ్లే సందర్భంలో మండలంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలకు ఎన్నో రకాల సేవలందించామని, మా హక్కుల సాధనకై ధర్నాకు వెళితే ముందస్తు అరెస్టు చేయడం ఖండిస్తున్నట్లు వారు వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో తడుగుల సంధ్య, బాల్య విజయ, తలగంపల సునీత, గండమల్ల సుహాసినితో పాటు మండలంలో పనిచేసే ఆశ కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పర్వతగిరి



రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, డీసీసీబీ బ్యాంక్ లకు మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయాన వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పరిధిలో రైతులు 450 మంది రైతులు పెండింగ్ లో ఉండగా కేవలం 22 మందికి మాత్రమే క్లియరెన్స్ వచ్చిందని, బ్యాంకు సిబ్బంది తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో 456 మంది రైతులకి 356 మందికే మాఫీ అయ్యాయని బ్యాంక్ అధికారులు తెలిపారు. డీసీసీబీ బ్యాంకులో 4000 రైతులకు రూ.25 కోట్ల ఋణం ఉండగా కేవలం 14 కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి పూటకో మాట మారుస్తూ ప్రజా పాలన పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అవగాహన రాహిత్యంతో తలా తోకా లేని మాటలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అంధకారం లోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీకాని రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచ్‌లు చింత పట్ల మాలతి సోమేశ్వరరావు, ఏర్పుల శ్రీనివాస్, చిన్నపాక శ్రీనివాస్, వెంకన్న నాయక్, దబ్బేట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2 వ గ్రామ పంచాయితీ సాధారణ ఎన్నికలు-2024 ననుసరించి మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జిల్లా పంచా యతీరాజ్ అధికారి కల్పన పాల్గొని గ్రామపం చాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ చేయుటకై పొలిటికల్ పార్టీల ప్రతి నిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్ష సమా వేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి మాట్లాడుతూ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాను మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలలో డిసెంబర్ 6న ఓటరు జాబితాను ప్రదర్శించడమైందని. అందులో అభ్యంతరాలు ఉన్నట్లయితే డిసెంబర్ 12 వరకు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఎవరైనను అభ్యంతరాల నివేదికలు అధికా రులకు ఇవ్వాల్సిందిగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండల స్థాయి లో ఎంపీడీవో ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల ప్రతి నిధులతో డిసెంబర్ 12న సమీక్ష నిర్వహించడం జరుగునని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 12వ తేదీ వరకు అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలన్నారు..అభ్యంతరాల పరిష్కారాన్ని 13 లోపు వాటిని పరిష్క రించబడ తాయని, డిసెంబర్ 17 ఫైనల్ పబ్లికేషన్ ఉంటుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు. ఓటర్ల సంఖ్య 394490 కాగా జిల్లా లోని గ్రామ పంచాయతీలు 325 లో 2828 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిఎల్ పీఓ కె.వేద వతి, నర్సంపేట డీఎల్‌పీవో ఆర్. రాజీవ్ కుమార్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు బీజేపీ నుండి హరి శంకర్, బీఎస్పీ నుండి నాగరాజ్, అనిల్, సీపీఐ(ఎం) నుండి రంగయ్య, తెలుగుదేశం నుండి మంచ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ట

రైతులు ధాన్యం తూకాలను సరిగా చూసుకోవాలి: అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం తూకాలను సరిగా చూసుకోవాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. మండలంలోని నారక్కపేట, మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. సన్న రకాలు ధాన్యానికి బోనస్‌గా క్వింటాకు రూ.500 ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఐకెపి కేంద్రాలలో అవకతవకలు జరిగితే వెంటనే అధికారులకు తెలియజేయాలని రైతులకు సూచించారు. ఈతనిఖీలు డీఆర్‌డీవో కౌసల్యదేవి, ఎపీడీ రేణుక, డీపీఎం భవాని, ఎపీఎం సునీత, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

25 మందికి ఒకే ఒక్కరు..!

వరంగల్ మార్కెటింగ్ ఈఈ కార్యాలయం దుస్థితి
డీఈ కార్యాలయంలో ఇదే పరిస్థితి..
గత 20 ఏళ్లుగా నియామకాలు నిల్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి:





: తెలంగాణ రాష్ట్రంలో మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం అత్యంత దయనీయమైన స్థితిలో వుంది. వరంగల్ జిల్లా కేంద్రంలో వున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ (ఈఈ) కార్యాలయంలో 25 మంది సిబ్బందికి ఒకే ఒక్క డీఈ వుండడం గమనార్హం. ఆ డీఈ సైతం సెలవుపై వెళ్లడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. వరంగల్ లక్ష్మీపురం మార్కెట్ పరిధిలో వున్న భవనంలోనే 5 కార్యాలయాలున్నాయి. ఇందులో జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్, డిప్యూటీ డైరెక్టర్ మార్కెటింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ వరంగల్, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ హన్మకొండ కార్యాలయాలతోపాటు మార్కెటింగ్ ఈఈ కార్యాలయం వుంది. వరంగల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ (ఈఈ) కార్యాలయం పరిధిలో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు చెందిన 12 జిల్లాలున్నాయి.

ఇన్‌ఛార్జ్ ఈఈకి ఐదు పోస్టులు..

వరంగల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) పోస్టు ఖాళీగా వుండడంతో ఖమ్మం జిల్లా మార్కెటింగ్ డీఈ మారపల్లి మల్లేశ్‌కు వరంగల్ ఈఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వరంగల్ మార్కెటింగ్ డీఈ పోస్టు కూడా ఖాళీగా వుండడంతో ఆపోస్టు బాధ్యతలు కూడా మల్లేశ్ చూస్తున్నారు. ఎనుమాముల మార్కెట్ మార్కెటింగ్ డీఈ బాధ్యతలతోపాటు, కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ డీఈ బాధ్యతలను కూడా మల్లేశ్ చూస్తుండడం గమనార్హం.

ఒకే ఒక్కరు..

వరంగల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) కార్యాలయంలో మొత్తం 25 మంది సిబ్బంది వుండాల్సి వుండగా, కేవలం ఒకే ఒక్కరున్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆఫీసు)గా ఒక మహిళా అధికారి మాత్రమే రెగ్యులర్ పోస్ట్‌లో పనిచేస్తున్నారు. ఈఅధికారికి సైతం హైదరాబాద్‌కు మౌఖిక డిప్యూటేషన్ వేయడంతో ఆ అధికారి సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో ఆ మహిళా అధికారి సైతం సెలవుపై వెళ్లడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. వరంగల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో 25 పోస్టుల్లో 1 డీఈ, 3 ఎఈ పోస్టులు, 1 డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడ్-1, 1 డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడ్-2, 1 డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడ్-3, 1 ట్రేసర్, 1 బ్లూ ప్రింట్ ఆపరేటర్, 1 సీనియర్ అసిస్టెంట్, 2 జూనియర్ అసిస్టెంట్లు, 1 టైపిస్ట్, 1 రికార్డ్ అసిస్టెంట్, 7 అటెండర్ పోస్టులు, 2 స్వీపర్ పోస్టులు, 1 వాచ్‌మన్, 1 స్కావెంజర్ పోస్టులున్నాయి. ఇందులో ఒక్క డీఈ (ఆఫీసు) పోస్టు మాత్రమే ఒక మహిళా అధికారి పనిచేస్తుండడం గమనార్హం. హైద్రాబాద్‌లో పనిచేస్తున్న ఒక సీనియర్ అసిస్టెంట్‌ను వరంగల్ మార్కెటింగ్ ఈఈ కార్యాలయానికి పంపి వారానికోమారు పనులు చేయించుకుంటున్నారు.

20 ఏండ్లుగా నియామకాలు నిల్..

మార్కెటింగ్ శాఖలో గత 20 ఏండ్లుగా నియామకాలు లేవు. 1994లో మార్కెటింగ్ శాఖలో చివరి నియామకాలు జరిగాయి. తెలంగాణ ఉద్యమంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదంతో ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, రాజకీయ పార్టీలు, మేధావులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, కుల సంఘాలు అందరూ మూకుమ్మడిగా తారాస్థాయిలో పోరాటం చేశారు. ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. గత 10 ఏండ్ల బిఆర్‌ఎస్ పాలనలో నియామకాలను చేపట్టకపోగా, పొరుగుసేవలు (ఔట్ సోర్సింగ్) ఉద్యోగులతో గత ఉమ్మడి రాష్ట్ర పాలకులు చేసిన నియామకాలనే కొనసాగిస్తూ ముందుకు సాగడం గమనార్హం. తెలంగాణ ఉద్యమంలో నాడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలుండవని, అందరిని క్రమబద్దీకరిస్తామని పలుమార్లు ప్రకటించిన విషయం విధితమే. పదేళ్ల పాలనలో సీఎంగా పనిచేసిన కేసీఆర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోనే పాలన కొనసాగించడం కొసమెరుపు.

డీఈ కార్యాలయంలో డీఈ లేడు..

వరంగల్ మార్కెటింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) కార్యాలయంలో రెగ్యులర్ డీఈఈ లేరు. ఖమ్మం మార్కెటింగ్ డీఈఈ మారపలి మల్లేశ్ వరంగల్ డిఇఇగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయం వరంగల్ లక్ష్మీపురం పాత మార్కెట్ కార్యాలయంలోనే నిర్వహిస్తున్నారు. 10 పోస్టులుండాల్సి వుండగా, ఒక్క పోస్టులో కూడా రెగ్యులర్ ఉద్యోగులు లేకపోవడం గమనార్హం. ఈకార్యాలయానికి హెచ్‌ఓడిగా వుండాల్సిన డీఈఈతోపాటు 1 ఎఈ, 3గ్గురు ఎఈఈలు, జూనియర్ అసిస్టెంట్-1, వర్క్ ఇన్స్‌పెక్టర్-1, టైపిస్ట్ 1, అటెండర్-1, వాచ్‌మెన్-1 పోస్టులు ఖాళీగా వున్నాయి. వీటిని భర్తీ చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ భర్తీ చేయకపోవడం గమనార్హం.

ఆలనాపాలనా లేని వైనం..

వరంగల్ మార్కెటింగ్ ఈఈ కార్యాలయం పరిధిలో కోట్లాది రూపాయల పనులు జరుగుతున్నా రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో ఆలనాపాలనా అధ్వాన్నంగా మారింది. వరంగల్ లక్ష్మీపురంలో రూ.4 కోట్ల పనులు, ఎనుమాముల మార్కెట్ పరిధిలో రూ.10 కోట్ల పనులు, ఖమ్మం మద్దులపల్లిలో కొత్త మార్కెట్ నిర్మాణం సుమారు రూ.15 కోట్ల పనులు జరుగుతున్నాయి. ఈపనులను పర్యవేక్షించడానికి సరైన సాంకేతిక సిబ్బంది లేరు. ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ అధికారులు వారానికి ఒక జిల్లాను తిరిగే పరిస్థితి కూడా లేకపోవడం గమనార్హం.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోనే పాలన..

వరంగల్ మార్కెటింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిఇఇ) కార్యాలయంలో రెగ్యులర్ డీఈఈతోపాటు 10 పోస్టులు ఖాళీగా వుండడం గమనార్హం. ఇదిలావుంటే ఔట్‌సోర్సింగ్‌లో 5గురు సిబ్బందిని నియమించి వారితోనే పాలన కొనసాగిస్తున్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్-1, వర్క్ ఇన్స్‌పెక్టర్లు-2, వాచ్‌మెన్-1, అటెండర్-1 పనిచేస్తున్నారు. వీరంతా 2007 నుండి పనిచేస్తుండడం గమనార్హం. ఇలాంటి దుస్థితిలో ఇప్పటికైనా మార్కెటింగ్ ఇంజనీరింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని అటు సిబ్బంది, ఇటు రైతులు కోరుతున్నారు.

మామునూర్ ఎయిర్‌పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
కేంద్ర విమానయాన శాఖామంత్రికి
వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి



కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడిని న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మామునూర్ ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూర్ విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్‌పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్‌ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.4వేల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడంతో పాటు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ కోసం రూ.205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావును కలిసిన టీఎన్జీవోస్



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావుని కలిసి అభినందనలు తెలియ జేసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం చేయడంలో తమ సంఘం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడంలో తోడ్పాటును అందించాలని డీఎంహెచ్‌వోను కోరామని తెలిపారు. ఈకార్య క్రమంలో హనుమకొండ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జి.రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి అడ్మిని స్ట్రేటివ్ అధికారి కోల రాజేష్ కుమార్, సంఘం సహచరులు టి.మాధవరెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రసన్న కుమార్, వి.అశోక్‌రెడ్డి, వేణు గోపాల్, ఈదురు అనిల్ కుమార్, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సెక్యూరిటీగార్డ్స్‌లకు ఏజెన్సీ వ్యవస్థనురద్దు చేయాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వర్ధన్నపేట



వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్‌లకు టైంస్కేల్, లాస్ట్ గ్రేడ్ సర్వీస్ వేతనం రూ.19వేలు చెల్లించాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి నేరుగా కమిటీల ద్వారా వేతనాలు చెల్లించాలని, పలు డిమాండ్లతో మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ రాష్ట్ర కమిటీ పక్షాన సీఐటీయూ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ కార్డులకు ఈపీఎఫ్, ఈఎస్ఐలను కమిటీలే చెల్లించాలని, పలు డిమాండ్లతో వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి యాట సోమన్నలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా తెలంగాణలో కూడా ప్రమాద మరణానికి రూ.5లక్షలు, సహజ మరణానికి రూ.2లక్షలు అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించుటకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూటిటీ గార్డ్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ప్రజాభవన్‌లో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఐఏఎస్ దివ్యలకు, సంచాలకులు ఉదయ్ కుమార్‌లకు సైతంవినతి పత్రం అందించామని, 10 రోజులలో స్టడీ చేసి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈకార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటాల సోమన్న, వర్కింగ్ ప్రెసి డెంట్ సారిక రాము, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మహమూద్, సత్తుపల్లి మార్కెట్ సెక్యూరిటీ గ్గార్డ్స్ ఎస్‌కే.ఖాదర్, కె.కమలాకర్ తది తరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-సంగెం.

గత 15 నుండి 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఉద్యోగ బాధ్యతలు నెరవేరుస్తూ పాఠశాల విద్యా కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మినిమం టైం స్కేల్ అమలు చేయాలని వరంగల్, హన్మకొండ జిల్లాల తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దొనికెల శ్రీధర్ గౌడ్, ఎండీ.షఫీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె మంగళవారం మొదలైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6నుండి 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేసినా ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం వల్ల సమ్మె మొదలుపెట్టామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తెలంగాణలోని 19325 మంది సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలన్నారు.



ఉపాధ్యాయ సంఘాల మద్దతు.

ఈసమ్మెకు ఉపాధ్యాయ సంఘనాయకులు పీఆర్‌టీయూ టీఎస్ హనుమకొండ వరంగల్, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి, ఈదునూరి రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు, బిజెపి నాయకులు పులి సరోత్తమ్ రెడ్డి ఉద్యోగులకు మద్దతు ప్రకటిస్తూ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సమ్మెలో హన్మకొండ, వరంగల్ జిల్లాల తొమ్మిది విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | డిసెంబర్ 11, 2024 | www.navatelangana.com

సైలెన్సర్లు మార్పు చేస్తే చర్యలు తప్పవు : ట్రాఫిక్ ఏసీపీ



నవతెలంగాణ-సుబేదారి/ఎన్జీవోస్ కాలనీ

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితోపాటు మార్పు చేసిన మెకానిక్ పై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు మంగళవారం అదాలత్ జంక్షన్ వద్ద అధికశబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

దోచుకుంటున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డితిరుపతి



నవతెలంగాణ-దామెర

రైతులు పండించిన వరిధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడీని అరికట్టి సకాలంలో రైతులకు బోనస్‌తో కలిపి డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డితిరుపతి డిమాండ్ చేశారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అనేక ఒడుదొడుకులను తట్టుకొని వరి ధాన్యాన్ని పండిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల మిల్లర్ల చేతిలో బందీలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటి సాకులతో బస్తాకు రెండు కేజీల నుంచి 5 కేజీల వరకు కోత విధిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ దోచుకుంటున్నారన్నారు. రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంలో మాకు బియ్యం రావడంలేదని చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, పరదాలు, తేమయంత్రాలు అందుబాటులో లేవన్నారు. రోజుల తరబడి కొనుగోలు సెంటర్లలో, రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పచేసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ క్రమంలో ధాన్యంకొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు సెంటర్లలో ఇదే తంతు కొనసాగుతోందన్నారు. ధాన్యం కాంటాలు అయినా లారీల కోసం రైతులు వేచిచూడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. తరుగు పేరుతో మండలంలోని అన్నపూర్ణ ఇండస్ట్రీ క్వింటాకు 5 కేజీల ధాన్యం తీసుకుంటుందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బొచ్చు కళ్యాణ్, కే.వేణు, రైతులు కళ్యాణి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ అమలులో అధికారి నిర్లక్ష్యం

నవతెలంగాణ-కమలాపూర్

సమాచార హక్కుచట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల దరఖాస్తుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 30 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేష్‌కు జులై నెలలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరినా ఇప్పటివరకు సమాచారం ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుడు మొగిలిచర్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారాన్ని అడిగితే దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందించని పక్షంలో రాష్ట్ర కమిషన్‌ను ఆశ్రయిస్తానని పేర్కొన్నారు.

నేడు జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్ష పోటీలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేడు ఉదయం జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్ష పోటీలను తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు తౌటం భాస్కర్, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి మహేష్ , కోశాధికారి పుల్లూరు మల్లికార్జున్‌లు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హంటర్ రోడ్డు జూపార్క్ ఎదురుగా గల రీజినల్ సైన్స్‌సెంటర్‌లో ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ సమావేశంలో కందగట్ల సురేశ్, కంది శ్రీనివాస్ రెడ్డి, మండల బాధ్యులు అనిశెట్టి పరమేశ్వర్, పాశం రాజిరెడ్డి, బేతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ధైర్యంతో ఆందోళన తగ్గించుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



విద్యార్థులు మానసిక ధైర్యం వహిస్తూ ఆందోళన తగ్గించుక కోవాలని మానసిక వైద్యనిపులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులో మారకద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు మానివేసి ఏకాగ్రత చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, ప్రిన్సిపాల్ బి.నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, వైద్యులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టైపిస్ట్, షార్ట్‌హ్యాండ్ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

టైపిస్ట్ షార్ట్ హ్యాండ్ పోస్ట్ లు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర టైపిస్ట్ షార్ట్ హ్యాండ్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ కార్యదర్శి ఎండి.మసూద్ అలీ అన్నారు. మంగళవారం హనుమకొండ శ్రియ టైపు ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయం లో టైపిస్ట్ పోసులు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో వరంగల్, హనమకొండ టైపిస్ట్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు : ఎస్సై

నవతెలంగాణ-శాయంపేట



మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శాయంపేట అంబేద్కర్ సెంటర్లో మంగళవారం రాత్రి వాహనదారులకు డ్రంక్అండ్‌డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్లరోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో ట్రైనింగ్ ఎస్సై మనిషా, ఏఎస్ఐ కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ వర్తింప చేయాలని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఉద్యోగ బాధ్యతలు నెరవేరుస్తూ పాఠశాల విద్యా కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని అప్పటివరకు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంటీఎస్ అమలు చేయాలని హన్మకొండ, వరంగల్ జిల్లాల తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు మంగళవారం మొదటి రోజు సమ్మె చేశారు.

ఈ కార్యక్రమానికి పీఆర్‌టీయూ నాయకులు మందల తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి, ఈదునూరి రవీందర్ రెడ్డి, పులి సరోత్తమ్ రెడ్డి ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు.

ప్రధాని మోడీ విధానాలతో భవిష్యత్‌లో దేశానికి ముప్పు





- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-సుబేదారి

ప్రధాని నరేంద్రమోడీ అవలంబిస్తున్న విధానాలతో భవిష్యత్‌లో దేశానికి ముప్పుతప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పేర్కొన్నారు. మంగళవారం న్యూ శాంపేట 31వ డివిజన్ పద్మశాలిభవన్‌లో కామ్రేడ్ కామిద్రి రమేష్ ప్రాంగణంలో సీపీఐ(ఎం) కాజీపేట మండల 3వ మహాసభలు మండ ల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహం నుండి పద్మశాలి భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సారంపల్లి వాసుదేవ రెడ్డి సీపీఐ(ఎం) పార్టీజెండా ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించగా మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు కారు ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కొల్లగొట్టి 10 మంది కార్పొరేట్లకు కోట్లాది రూపాయలను అప్పనంగా అప్పగిస్తున్నారని, సామాన్య ప్రజలు మాత్రం పేదరికంలోకి నెట్టబడేలా విధానాలను అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు చట్టాలపై ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా మోడీ వెనక్కు తగ్గారని, కొన్నిహామీలను సైతం ఇచ్చారని గుర్తుచేశారు. కానీ వాటిని ఇప్పట వరకు అమలుచేయలేదని అన్నారు.

రైతులకు కనీసం గిట్టుబాటుధర చట్టం తేవాలని, సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని కాపాడాలని, ఢిల్లీ ఆందోళనలో రైతులపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మరోమారు రైతులు ఢిల్లీ బాట పడుతున్నారని చెప్పారు. మోడీ విధానాల వల్ల రైతులు దివాళా తీస్తున్నారని, అప్పులు, ఆత్మహత్యలు పెరిగి గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్‌యాక్టు పథకాన్ని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చేందుకు యత్నిస్తోందని తెలిపారు. ఈ యాక్ట్ ద్వారా భూములను కంప్యూటరీకరణ చేసి రైతు ఐడీ కార్డుతో దాన్ని అనుసంధానం చేసి కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. తద్వారా బలహీనమైన రైతులకు ఆశచూపి ఆభూములను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని, ఈ యాక్ట్ ద్వారా భవిష్యత్‌లో రైతులు కూలీలుగా మారే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాలకు హక్కులు లేకుండా మోడీ కొత్తచట్టాలు తీసుకొస్తున్నారని, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా స్థానిక సంస్థలు నిర్వీర్యం కావడంతోపాటు ప్రాంతీయపార్టీలు కనుమరుగవుతాయని తెలిపారు. లగచర్లలో ఫార్మా కంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండి పోరాడటం వల్లనే సాధ్యమైందని గుర్తుచేశారు. ప్రజాఉద్యమాలు నిర్వహించి బలమైన శక్తిగా ఎదుగుతామని, ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గసభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, కె.లింగయ్య, ఓరుగంటి సాంబయ్య, మండల పార్టీ సభ్యులు తొట్టె మల్లే శం, జంపాల రమేష్, సంటి రవి, ఎండి.అన్వర్‌ఖాన్, కస్తూరి రాజు, దశరథ్, అనిత, విమల, మదన్, మురళి, ప్రభాకర్, శారద, రమేష్, సునీత, రజిత పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలపాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోపు తెలపాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈనెల 7నజిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల్లో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 210 గ్రామ పంచాయతీలు,1986 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1986 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12లోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో డీపీఓ లక్ష్మి రమాకాంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఎం గొడుగు వెంకట్, కాంగ్రెస్ ఈవీ శ్రీనివాస్ రావు, టిడిపి కుసుమ శ్యాం సుందర్, బిజెపి నిశాంత్, ఎంఐఎం సుభాని, వైఎస్ఆర్ సిపి రజినీకాంత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రజలందరూ అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమదేశ్ పాండే



నవతెలంగాణ-ఆత్మకూరు

చట్టాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమదేశ్ పాండే పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినం పురస్కరించుకొని సర్వోదయయూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండలంలో అక్కంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచీకరణ ప్రభావం కుటుంబాలు, జీవన విధానంపై ఎంతోమార్పు తెచ్చిందని అభివృద్ధి దిశగా విద్య, వైజ్ఞానిక రంగంలో ఎదుగుతున్నామన్నారు. సమాజంలో, కుటుంబంలో ఏదరవుతున్న సమస్య ల పరిష్కారానికి అందరికి న్యాయవిజ్ఞానం అవసరమన్నారు. సమస్య లను ఎదుర్కొనేందుకు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలని, అప్పుడే వాటిని పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. అత్యవసర న్యాయ సహాయం కోసం పనిచేసే వ్యవస్థల సహకారం పొందవచ్చాని,గ్రామాలలో చైతన్యం పొందిన నాయకులతో ఇది సాధ్యం అని అన్నారు. పరకాల ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ ఆడవారికి, మగవారికి సమాన న్యాయం, రక్షణ, అవసరమని, వాటిని కల్పించే సంస్థల గురించి అందరూ తెలుసుకోవాలని అన్నారు. గ్రామాలలో మహిళలకు సహకరించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రమాదేవి యాక్టివిస్ట్, పల్లెపాడు దామోదర్, మాజీ సర్పంచ్లు హంసల్ రెడ్డి, కుమారస్వామి, మాజీ ఎంపీపీ గోపు మల్లికార్జున్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, ఎల్కతాల్ల రవీందర్, సిలివేరు బిక్షపతి, సిలివేరు సాంబయ్య, ముద్దంకృష్ణ, ఆత్మకూరు సీఐ ఆర్.సంతోష్‌కుమార్, మహిళ, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి





నవతెలంగాణ-కమలాపూర్

గత ఎన్నికలలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని అమలు చేయమని కోరితే దాడులు చేస్తూ అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు అనిత అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లు విధులను బహిష్కరిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలలో ఆశ వర్కర్లకు 18 వేతనం ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చినహామీని అమలు చేయమని కోరుతూ సోమవారం ఆశ వర్కర్ల డిమాండ్లను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో దాడులు చేస్తూ అక్రమంగా అరెస్టులు చేశారని మండిపడ్డారు. అరెస్టు చేసిన ఆశ వర్కర్లను విడుదల చేయాలని దాడిలో గాయపడినవారు కోలుకునేంతవరకు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారికి తమ విధులను బహిష్కరిస్తున్నట్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా ఉపాధ్యక్షురాలు కొయ్యడ ప్రేమలత, మండల ఉపాధ్యక్షురాలు సునీత, నాయకురాలు మాట్ల రేణుక, దుప్పటి స్వర్ణలత, పుల్ల సుమలత పాల్గొన్నారు.

శాయంపేట : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు నెలకు రూ. 18 వేల గ్యారెంటీ వేతనం చెల్లించాలని ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు ఎం.రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పిహెచ్‌సి డాక్టర్ సాయికృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఏఎన్సి టార్గెట్ ఎత్తివేయాలని, నాణ్యమైన యూనిఫామ్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆశలు నీల, సజన, జ్యోతి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్



నవతెలంగాణ-నయింనగర్

తెలంగాణరాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌తో మరణిం చిన విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించా లని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అ న్నారు. మంగళవారం రాంన గర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ఫుడ్‌పాయిజన్ తో చనిపోయిన విద్యార్థుల మృతికి సీఎం రేవంత్‌రెడ్డి, అధికారులేబాధ్యత వహించాలన్నారు.ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో విద్యార్థులు మృతి చెందారన్నారన్నారు. సీఎం విద్యా రంగ సమస్యలను పూర్తిగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి గురుకుల విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మందశ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షురాలు పరిమళ, జిల్లా సహాయ కార్యదర్శులు అనుష, బీరెడ్డి జస్వంత్, అభిషేక్, సాయికుమార్, రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో నడిచేలా యత్నించాలి

- నిట్ వరంగల్ విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ధర్మసాగర్



విద్యార్థి దశ నుండి శాస్త్రీయ దృక్పథంపై నడిచేలా ఆలోచించాలని, విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆకలింపు చేసుకునేలా చూడాలని నిట్ వరంగల్ విశ్రాంత ఆచార్యు లు లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన ఉపాధ్యాయుల వినియోగం కోసం ఎక్స్టెన్షన్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శాస్త్ర దృక్పథం అనేది విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం ప్రోత్సహించే మనస్తత్వం,నేటి వేగవంతమైన సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించేలా ఉపాధ్యాయులు తగిన విధంగా తర్ఫీదును ఇవ్వాలని అన్నారు.

ఎంఈవో డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ పాఠశాలస్థాయి నుండి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటే నిత్యజీవితంలో వారికి వచ్చే సంక్లిష్ట సమస్యల కు సజనాత్మక పరిష్కారాలు చూపగలిగి తమ భవిష్యత్తు జీవితాన్ని మెరుగ్గా ఉండేలా పునాదులు వేసుకుంటారన్నారు.

ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్, రవీందర్, యమున శ్రీ మూడు నాలుగు తరగతిల విద్యార్థులకు తెలుగు ,ఆంగ్లం ,గణిత మోడల్ లెసన్స్ బోధించారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, వాలియా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్‌ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మంగళవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, 60 శాతం ఉద్యోగాలు స్థానికులకే కేటాంచాలని, కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో దువ్వ కనకరాజు, బరిగెల వినయ్, గబ్బెట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

క్రీడా ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

నవతెలంగాణ-శాయంపేట



గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షలు వెచ్చించి ప్రతి గ్రామంలో క్రీడాకారుల కోసం క్రీడా ప్రాంగణాలు నిర్మాణాలను చేపట్టింది. మండలంలోని వసంతాపూర్ గ్రామంలో కేవలం క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేసి అధికారులు చేతులుదులుపుకున్నారు. ఈ ప్రాంగణాన్ని క్రీడాకారులు వినియోగించుకోకపోవడంతో, ఆ ప్రాంగణంలోనే రైతు సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంఏర్పాటు చేశారు. దీంతో రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ ఉండడం మంగళవారం నవతెలంగాణ క్లిక్ మనిపించింది. క్రీడాప్రాంగణం క్రీడాకారులకు ఉపయోగపడకపోయినా రైతులకు ఉపయోగంలోకి రావడంతో ప్రభుత్వ స్థలం ఈ విధంగానైనా ఉపయోగం పడుతుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

గొర్లకాపర్ల సమస్యలు పరిష్కరించాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఐనవోలు



గొర్రెలు, మేకల పెంపకందారులు, కాపర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 19న ఛలో హైదరాబాద్ గొర్ల కాపర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జీఎంపీస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చినరాజు డిమాండ్ చేశారు. కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత డిడిలు వాపస్ ఇచ్చింది. దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారన్నారు.

ఈ కార్యక్రమంలో ఉడుత భాస్కర్, చందు, రాజు, నక్క సాయిలు, కత్తుల బిక్షపతి, ఉడుత బిక్షపతి, నక్క కట్టయ్య, ఉడుత యాకయ్య నల్లబెట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌హెచ్‌ఆర్సీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మల్హర్‌రావు

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమ్యూనిటీ (ఎన్‌హెచ్‌ఆర్సీ) జాతీయ మానవ హక్కుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామంలో మంగళవారం ఎన్‌హెచ్‌ఆర్సీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తిప్పల రజిత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-టేకుమట్ల

సీఎం కప్ మండలస్థాయి క్రీడా పోటీలు వెలిశాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణం లో మంగళవారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శైలజ, ఎంపీడీవో అనిత, ఎం ఈఓ సిహెచ్ సుధాకర్, పాఠశాల హెడ్ మా స్టర్ ప్రసాద్, ఏఎస్ఐ కుమరస్వామి ప్రారం భించారు. ఈ క్రీడలను ఫిజికల్ డైరెక్టర్లు పృ థ్వీరాజ్, సుమత, ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇలాంటి కార్యక్ర మాలు యువత, విద్యా ర్థుల్లో క్రీడల పట్ల మక్కువను పెంపొందిస్తాయన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణకు దోహదపడతాయని అన్నారు. యువత క్రీడా స్ఫూర్తితో రాష్ట్ర, జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విద్యార్థులు, యువ కులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి భవిష్యత్ పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ - ములుగు

భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని నూత నంగా ఎన్నికైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ తెలిపారు. సీపీఐ(ఎం) ములుగు జిల్లా 2వ మహాసభలు ఈ నెల 6, 7 తేదీల్లో ఏటూరు నాగారంలో జరిగాయి. మహా సభలో ఆమోదించిన తీర్మానాలను బీరెడ్డి సాంబ శివ మంగళవారం వెల్లడించారు. ములుగు జిల్లా రైతులకు గోదావరి జలాలు అందించాలని, వాజేడు మండలంలోని మోడికుంట, గుండ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేయాలని, జిల్లాల్లో పెండింగ్ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని, వారు పెట్టిన కేసులు ఎత్తివేయాలని, వలస ఆదివాసులకు పోడు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ములుగు జిల్లాలో వివాదా స్పదంగా ఉన్న ఫారెస్ట్ రెవెన్యూ మధ్య 40 వేల ఎకరాలు జాయింట్ సర్వే చేసి పేదలకు పట్టాలవ్వాలని, ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలకు అంతర్గత రోడ్లు నిర్మించి ఆ రోడ్లకు ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వాలన్నారు. ఏటూరు



నాగారంలో మిర్చి పంట నిలువ చేసేందుకు శీతల గిడ్డంగులు నిర్మించాలని, జి ల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్నారు. మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ స్థానంలో కొత్త ఫ్యాక్టరీ నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, అన్ని రకాల ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లు క్వింటాల్‌కు 5 నుండి 10 కిలోలు కట్ చేస్తున్నారని, దీనిని అరికట్టాలన్నారు. గిరిజన యూనివర్సిటీని సొం త భవనం నిర్మించి, రీసెర్చ్ సెంటర్ ప్రారంభించాలన్నారు. మేడారం జాతరను జాతీయ హోదా కల్పించాలని, ఆశ, అంగన్‌వాడీ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం చెల్లించాలాన్నారు. హమాలీలు, రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాల న్నారు. తాగునీరు, రోడ్డు, విద్యుత్ సౌకర్యం ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చే యాలని తెలిపారు. పస్రా గుడిసెవాసులకు, వాజేడు మండలం పూసూరు గుడిసె వాసులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాల న్నారు. వీటన్నింటిపై మహాసభలో తీర్మానించి ఆమోదించి నట్టు చెప్పారు. ఆయ నవెంట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, ఎండీ దావూద్, కొప్పుల రఘుపతి, పి చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ గఫూర్, సోమ మల్లారెడ్డి ఉన్నారు.

పోలింగ్‌స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసా యిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు, డీపీఓ దేవ్‌రాజ్‌తో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్ర కటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 174 గ్రామ పంచాయతీలు, 1556 వార్డులు ఉండగా, 1451తో పాటు అదనంగా 26 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితా రూపొందించామని వివరించారు. 12న అన్ని మండలాల్లో రా జకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యం తరాలు స్వీకరిస్తారని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13న పరిష్కరించి 17న తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటిస్తామని అన్నారు.

ఈవీఎం గోదాంను కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గోడౌన్ లోని సీసీ కెమెరాలు, భద్రతా పరిస్థితులను సమీక్షించారు. అనంతరం లాక్ బుక్‌లో సం తకం చేసి, అన్ని రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ భద్రతకు ఎల్లప్పుడూ పటిష్ట నిఘా ఉండా లని ఆదేశించారు. ప్రత్యేకంగా సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, గో డౌన్ భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అబ్బాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గోదాం సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రకటించిన పో లింగ్ కేంద్రాలపై ఈ నెల 12వ తేదీ వరకు అభ్యంతరాలు తెలియ చేయా లని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో డీపీఓ నారాయణరావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పో లింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటించామని అన్నారు. జిల్లాలోని 240 గ్రామ పంచాయతిల పరిధిలో 2044 వార్డులున్నాయని, 295246 మంది ఓటర్లున్నారని తెలిపారు. 2044 పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటించా మని అన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలపై మండల స్థాయిలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 12 వరకు అభ్యంతరాలు స్వీకరించి 13వ తేదీ వరకు పరిష్కరించి 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.

అంకితభావంతో సేవలందించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన పిసీలు అంకితభా వంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలని జ యశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 నెలల బేసిక్ శిక్షణను పూర్తిచేసుకుని జిల్లాకు వచ్చిన పోలిస్ కానిస్టేబుళ్లతో సమావేశమై ఆయన మాట్లాడారు. జిల్లా నుం డి పోలిస్ శాఖకు మొత్తం 52మంది అభ్యర్థులు ఎపికయ్యారని, ఆరుగురు సివిల్, 46మంది సాయుధ దళ కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు. శిక్షణలో నే ర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల ని యంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో రాష్ట్ర పోలీసులకు దేశంలో గు ర్తింపు ఉన్నదని అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జీతం పెంపుపై హోంగార్డ్స్ హర్షం

నవతెలంగాణ-భూపాలపల్లి



హోంగార్డుల జీతాల పెంపుపై జిల్లా హెూంగార్డులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు. ఈనెల 6న హెూంగార్డుల రైజింగ్ డే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హెూంగార్డుల రోజువారి వేతనం రూ.1000 పెంపు చేయ డంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, విక్లీ పరేడ్ అలవెన్సును రూ.200కు పెంచారు. అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథ కాన్ని 2025 జనవరి 1 నుంచి హోంగార్డులకు వర్తింప చేస్తానని ప్రకటిం చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో హెూంగార్డు నాయకులు మొగిలి, వెంకటేష్, శ్యాం, సౌమ్య, లాలయ్య, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యంగా జీవించడం ప్రధానం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆరోగ్యంగా జీవించడం అత్యంత ప్రధానమని, ఇందుకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ఆరో గ్యంగా జీవించే హక్కును కల్పిం చిందని జిల్లా సీని యర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాం రెడ్డి తెలి పారు. మంగళవారం జిల్లాలోని ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జయరాం రెడ్డి హాజరై మాటాడారు. గ్రామీణస్థాయిలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యశాఖ సిబ్బంది కృషి చేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఏఎంఎంలు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా కార్యదర్శిగా బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-ములుగు

సీపీఐ(ఎం) ములుగు జిల్లా 2వ మహాసభలు ఈ నెల 6, 7 తేదీల్లో ఏటూరు నాగారంలో జరి గాయి. ఈ సభలో పార్టీ జిల్లా నూతన కమిటీని ఎ న్నుకున్నారు. జిల్లాకార్యదర్శిగా బీరెడ్డి సాంబశివ ఎన్ని కయ్యారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, పొదిల్లా చిట్టిబాబు, కొప్పుల రఘుపతి, గ్యానం వాసు, ఎండి దావూద్, జి ల్లా కమిటీ సభ్యులుగా ఎండీ గఫూర్, తీగల ఆగిరెడ్డి, సోమ మల్లారెడ్డి,గొంది రాజేష్,దుగ్గి చిరంజీవి, కు మ్మరి శ్రీను, వంక రాములు, జాగటి చిన్న, కట్ల నర సింహచారి, గుగ్గిల దేవయ్య, జేజ్జర దామోదరు, బచ్చల కృష్ణబాబు, బచ్చల సౌమ్యను ఎన్నుకున్నారు.

ఉద్యమమే ఊపిరి... పోరాటాలే ఆశయం

సీపీఐ(ఎం) జిల్లా నూతన కార్యదర్శిగా ఎన్నికైన బీరెడ్డి సాంబశివ ఉద్యమ ఊపిరి పోరాటాల ఆశ యంగా పనిచేస్తూ అంచలంచలుగా జిల్లా కార్యద ర్శిగా ఎదిగారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రస్తుత ము లుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రా మంలో బీరెడ్డి సాంబశివజన్మించారు. పీజీ ఎకనా మిక్స్ పూర్తి చేసి1998లో ఎస్‌ఎఫ్ఐ సభ్యత్వం తీసు కొని 2002 - 2004 వరకు గోవిందరావు పేట మండల కార్యదర్శిగా పనిచేశారు. 2004 - 2007 వరకు ములుగు డివిజన్ ఎస్‌ఎఫ్ఐ కార్యదర్శిగా 20 07 - 2012 వరంగల్ జిల్లా ఎస్‌ఎఫ్ఐ కేంద్రం జి ల్లా కార్యదర్శి పనిచేశారు. 2012 నుంచి 2014 ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా2014 - 2017 మొట్టమొదటి తెలంగాణ ఎస్‌ఎఫ్ఐ కార్య



దర్శిగా, 2017 నుంచి 2018 ఆల్ ఇండియా ఉపా ధ్యక్షుడిగా పనిచేశారు.2019 నుంచి 2021 డీవై ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 2021 నుంచి 2024 వరకు సీపీఐ(ఎం) ములుగు జిల్లా కా ర్యదర్శివర్గ సభ్యునిగా 2024 ఏటూరునాగారంలో జరిగిన జిల్లా మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలో పేరుకుపోయిన సమస్యలపై పోరాటాలు చేసి పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం బీరెడ్డ సాంబశివ తెలిపారు.

రేవంత్‌రెడ్డి తెలంగాణ సీఎం కాదు...

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాదని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్‌ఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీ పంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ తన మార్క్ పరి పాలన అందించారన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు, అభివృద్ధి పనులను గాలికొదిలి, కేసిఆర్ కుటుంబ నామ జపం చేస్తున్నాడని విమర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడు తూ కక్ష్య పూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి రాక్షస ఆనందం పొందుతున్నాడని, ప్రజలే బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మునిసిపల్ చైర్మెన్, పీఏసీఎస్ చైర్మన్, కౌన్సిలర్స్, పార్టీ నా యకులు, టిజీబీకేఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని పీఏసీఎస్ క్రీడా మైదానంలో మంగళవారం మండలస్థాయి సీఎం కప్ క్రీడలను స్థానిక తహసీల్దార్ హేమ, ఎంపీడీవో క్రీడల కన్వీనర్ జయశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం అథ్లెటిక్స్ జూనియర్, సబ్ జూనియర్ విభాగాలలో వాలీబాల్, అండర్ -18 కేటగిరీలో యో గాలో వివిధ విభాగాలలో మండలస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు క్రీడల సమన్వయకర్త చిట్యాల హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, ఎస్జీఎఫ్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వరూపారాణి, ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద, నూక లింగయ్య, ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, కూచన పల్లి శ్రీనివాస్, బండారి సదయ్య, గ్రామ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

- పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాల్లో చివరి వరిదాన్యం గింజవరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం దని రైతులు ఆందోళన చెందవద్దని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య భరోసా ఇచ్చారు. మంగళవారం మండలంలోని వళ్లెంకుంట, కొయ్యూర్, రుద్రారం, ఎ ఢ్లపల్లి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం మ్యాచర్ వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారులు టోకెన్ ఇస్తారని, కాంటా అయిన వెంటనే నిర్వాహకులు ధాన్యం విక్రయించిన రైతుకు రశీదు అందజేస్తారన్నారు. రైతులు అపోహలు నమ్మొద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2,320 ఇస్తుందని, సాధారణ రకానికి రూ.2,300 ఇస్తున్నట్లు తెలిపారు క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబా షేక్

- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అజారుద్దీన్

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులకు స్థానం దక్కింది.తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబా షేక్, తెలం గాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అజా రుద్దీన్ ఎన్నికయ్యారు. కాగా మంగళవారం భూపాలపల్లి తాసిల్దార్ కార్యాలయ ఆవ రణలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాని అభినం దించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



50 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

పెండింగ్ డి ఏ ను వెంటనే విడుదల చేస్తూ 50% ఫిట్మెంట్తో పిఆర్సి ని ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ మహాసభ కోర్ర రఘురాం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడారు. పెండింగ్ డి ఏలను వెంటనే విడుదల చేస్తూ 50 శాతం ఫిట్మెంట్తో పి ఆర్ సి ని ప్రకటించాలని అన్నారు. అదేవిధంగా ములుగు ఎస్టిఓలో 2024 డీఎస్సీ నూతన ఉపాధ్యాయుల వద్ద నుండి శాలరీ బిల్ చేయుట కు గాను కొందరు మధ్యవర్తులు డబ్బులు అడుగుతున్నట్టు తమ ద ష్టికి వచ్చిందని ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని ఈ విధానానికి స్వస్తి చెప్పాలని అన్నారు. ఈ విషయమై త్వరలోనే ఎస్ టి ఓ ములుగు ని కలిసి మాట్లాడతామని ఉపాధ్యాయులు ఎవరు బిల్స్ కోసం డబ్బులు ఇవ్వరాదని సూచించారు. తదుపరి గోవిందరావుపేట మండల శాఖను కింది విధంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు. ఈ.లక్ష్మీనారాయణ సాహధ్యక్షులుగా కే జ్యోతి, యం రమేష్ ప్రధాన కార్యదర్శి.బీ . రాంకుమార్ కోశాధికారి.బిల్లా మల్లారెడ్డి కార్యదర్శులు ఎల్. తేజ,.బీ సరిత, పి ప్రవళిక,డి.మల్లికార్జున్,ఏ సంతోష్ ,జిల్లా కౌన్సిలర్ ఎల్ . ఝాన్సీ రాణి, 2.ఎం . రమేష్,3.బి . శ్యాంసుందర్ రెడ్డి ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్. కే రఘురాం ఆడిట్ కమిటీ కన్వీనర్ పాయం. వెంకటయ్య పత్రిక ఇంచార్జ్ఎల్. సదర్ లాల్,కల్చలర్,డీ. దిలీప్ కుమార్, సోషల్ మీడియా యు. రవీందర్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సమావేశం గోపిశెట్టి ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రైతు భరోసా ఏమైందని ప్రశ్నించారు. రైతు ధాన్యాన్ని వ్యాపారులు మిల్లర్లు కింటాకి నాలుగు నుంచి ఐదు కిలోలు తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని తెలిపారు. దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దేశంలో నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుడు దినదినగండంగా బతుకు వెళ్ల దీ యాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిలా చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యు లు కడారి నాగరాజు, గొంది రాజేష్, కోటి కృష్ణారావు పాల్గొన్నారు.

ఆశాల అక్రమ అరెస్టుల్ని ఖండిస్తున్నాం : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు



ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనాలు చెల్లించాలని, పెండింగ్ సర్వేల డబ్బులు చెల్లిం చాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెల్త్ కమిషన్ ఆఫీస్ ధర్నాకు వెళ్తున్న ఆశాలను ములుగు, వెంకటాపూర్, వాజేడు, మంగపేట మొత్తం తొమ్మిది మండలాలలో ఆశాలను వారి ఇండ్లలోకి వెళ్లి రాత్రిపూట పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. రాత్రంతా పోలీస్ స్టేషన్లో మహి ళలను ఉంచడం చట్ట విరుద్ధమైన చర్య అని, దీనిని సీఐటీయూ జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి దావూద్, రత్నం రాజేందర్ మంగళవారం తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు చే యాలని శాంతియుతంగా ఆందోళనకు వెళ్తున్న ఆశాలను అరెస్టు చేయడం తగదని అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.

సమ్మెకు తరలిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలో పదిహేను రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు పాఠశాలల్లో, మండల కేంద్రాల్లో నల్లబ్యాడ్జీలతో, వివిధ రూపాల్లో నిరసనలు తెలిపి నాలుగు రోజు లుగా జిల్లా కేంద్రంలో నిరసనలు తెలిపినా ఫలితం లేదు. దీంతో మంగళవారం నుండి సమ్మెకు వెళ్ళారు. పీఆర్టీయూ ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కోకిల శ్రీరంగం పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. తప్పకుండా మీకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు అజ్మీర రాజు మాట్లాడుతూ... ఉద్యోగాలు రెగ్యులర్ అయ్యేలా రాష్ట్ర శాఖ తరపున ప్రాతిని ధ్యం చేస్తామన్నారు. రిటైర్డ్ టీచర్ దేవులపల్లి సత్యనారాయణ, పీఆర్టీయూ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రెగ్యులర్ అయ్యేలోపు మినిమం టైం స్కేల్, సిసిఎల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి ఎంటిఎస్ ఇవ్వాలని కోరారు. పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొయ్యడ సురేందర్, పోరిక రామన్న మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు ముకుంద రెడ్డి, కిషోర్ బాబు, పి మల్లయ్య, సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, సహాయ కార్యదర్శులు ఎండి. ఫెరోజ్, ఉపాధ్యక్షులు విష్ణు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అడవుల దహనంపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట



అడవులు దహించడం పట్ల జరిగే నష్టాలు తదితర అంశాలపై మంగళవారం మోడల్ పాఠశాల విద్యార్థులకు పసర అటవీ క్షేత్ర అధికారి మాధవి శీతల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవి శీతల్ విద్యార్థులతో మాట్లాడుతూ అడవులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అడవు లను కాల్చివేయడం వల్ల వర్షాలు సకాలంలో పడక పంటలు పండక కరువు పరిస్థి తులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అడవులను సంరక్షించడం వల్ల సకాలంలో మేఘాలు వర్షాలుపడి పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు. విద్యార్థులు మీ కుటుంబంలోని పెద్దలందరికీ అడవులను నరికి వేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జర గడం వల్ల జరిగే నష్టాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీ సర్ వేణుగోపాల్, బీట్ ఆఫీసర్లు అర్జున్, దీప్లాల్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కప్-2024' పోటీలు ప్రారంభం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ఇంద్రానగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో సీఎం కప్- 2024 మండలస్థాయి క్రీడా పోటీలు మంగళవారం క్రీడల కన్వీనర్ ఎంపీడీవో సుమన వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ బాధ గిరిబాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఎంఈఓ రేగ కేశవరావు హాజరై క్రీడాకారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. నేటి నుండి 12వ తేదీ వరకు ఈ క్రీడీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ క్రీడా పోటీలో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని, జాతీయభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మండలస్థాయిలో గెలుపొందిన విజేతలు, జిల్లా స్థాయికి, జిల్లాస్థాయిలో ఎంపికైన వారు రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, ఫిజికల్ డైరెక్టర్(పీడీ)లు టీ విజయ గడ్డం లక్ష్మీనారాయణ, చింత సతీష్, ఉపాధ్యాయులు భాస్కర్, పున్నం చందర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సూది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి నిరసనగా తాము తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పాప ప్రాయశ్చిత్తం చేశామన్నారు. డాక్టర్ హేమాద్రి, అక్కినపల్లి రమేష్, నాపూర్త చందర్, ఎండి బాబర్,ఆజ్మీర చందు లాల్, బత్తుల రాణి, ఉట్ల మోహన్, ఫక్రుద్దీన్, కొండి రమేష్,బీ చౌదరి,కుమ్మరి వెంకన్న, బై కానీ ఓదెలు, గుండె శ్యామ్, జి కనకయ్య,బొడిగె రఘువీర్, బొల్లం ప్రసాద్,ఏ శ్యాం, ఏ అశోక్,పల్లెపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఆయన జిల్లాలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా సంక్షేమశాఖ అధికారి, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ వసతిగృహాలు (16), ఎంజేపీలు (8), ఎస్సీ వసతి గృహాలు (17), సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు (5), ఎస్టీవసతి గృహాలు (10), కేజీబీవీలు (12), మోడల్ పాఠశాలలు (6), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఒకటి, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల (3)తో మొత్తం (66) విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. వీటిలో మొత్తం (12,940) మంది విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థల్లో విద్యార్థులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించాలన్నారు. అలాగే స్పెషల్ క్యాంపెయిన్ కింద కంటి పరీక్షలు విద్యార్థులందరికి చేయాలని, అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల కోసం పిడియాట్రిషియన్‌తో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో అన్ని సబ్జెక్టు లపై పట్టు సాధించే విధంగా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను ప్రారంభించాలన్నారు.

ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్, తాగునీరు, డ్రైనేజి, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి వసతి గృహాన్ని సంబంధిత అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలని, ఆహారం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మెనూ ప్రకారంగా రుచికరంగా అందుతుందా లేదా అని చూడాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఈఈ పీఆర్ శ్రీనివాస్ రావు, ఈఈ మిషన్ భగీరథ శ్రీకాంత్, సంక్షేమ పాఠశాలల అధికారి విక్రమ్,మున్సిపల్ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య



నవతెలంగాణ పాలకుర్తి రూరల్

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన నేటికీ హామీలను అమలు చేయడంలో కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య విమర్శించారు. మంగళవారం పాలకుర్తి మండలం గూడూరులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 27,28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలని అనేక హామీలతో అధికరణ లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచినప్పటికీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి బెల్లి సంపత్, నాయకులు పనికెరా రాజు, పనికెర భాస్కర్, టి.నరసింహులు, నక్క రవి, బాసబోయిన కుమార్, జ్యోతి కొమురయ్య, యాదనాల సోమయ్య, సిఐటియు నాయకులు బెల్లి రమేష్, లొంక పరశురాములు, లంక కొమురయ్య , శేరిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సమాజ చైతన్యం గోపా లక్ష్యం



నవతెలంగాణ-జనగామ

విద్య, సామాజిక, రాజకీయ రంగాల్లో గౌడ సమాజంలో చైతన్యం తీసుకురావడమే గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా లక్ష్యమని ఆ సంస్థ జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జనగామ మండల ఇన్చార్జి రాజ సంపత్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన జనగామ మండల కమిటీ ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజాసంపత్‌గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జనగామ మండలం గోపా కార్యవర్గం జిల్లాలో ఆదర్శంగా పని చేయాలని కోరారు. నూతన అధ్యక్షుడు బొమ్మకంటి మధు ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవ చేసే అవకాశం కల్పించిన గోపా సభ్యులు, నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరగోని శ్రీనివాసు గౌడ్, వాడపెల్లి అశోక్ గౌడ్, కే. రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోపా నూతన కార్యవర్గం

గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జనగామ మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా సుదగాని కృష్ణగౌడ్, అధ్యక్షుడిగా బొమ్మకంటి మధు ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మార్గ నరసింహులు గౌడ్, శ్రీధర్ గౌడ్ దూడల సాయికిరణ్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కళ్లెపు ఉపేందర్ గౌడ్ కోశాధికారిగా డాక్టర్ నామాల మల్లేష్ గౌడ్ కార్యదర్శులుగా నామాల నరేందర్ గౌడ్, బాల్నే రాజు గౌడ్, బైరి కృష్ణగౌడ్, కార్యవర్గ సభ్యులుగా నామాల రాములుగౌడ్, గొర్రెల రవిగౌడ్, రమేష్‌గౌడ్, బత్తిని వేణుగోపాల్‌గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

క్రీడల్లో విద్యార్థులు ప్రతిభను కనబరచాలి

- డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ వసంత



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని డిఆర్డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి వసంత విద్యార్థులకు సూచించారు. ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సీఎం కేప్ క్రీడల సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర ధారుఢ్యానికి, ఐక్యమత్యానికి దోహదపడతాయని తెలిపారు. క్రీడలతోపాటు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీని వాస్, ఎంపీడీవో రాములు, ఎంఈఓపోతుగంటి నర్సయ్య, ఎస్సై దూలం పవన్ కుమార్, ఆర్.రాకేష్, వ్యాయామ ఉపాధ్యాయులు కూటికంటే శ్రీనివాస్, మామిండ్ల సోమల్లు, మంజుల, సుధారాణి, సుస్మిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ బీఆర్ఎస్‌లో వర్గపోరు



నవతెలంగాణ-జనగామ

జనగామ టిఆర్ఎస్ లో వర్గ పోరు బయటపడింది. హైదరాబాదులో తెలంగాణ సచివాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాట్ చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమనపరిచారు అని, దీనికి నిరసనగా జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద టిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి క్షిరాభిషేకం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో ఒక్కసారిగా జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునవర్గానికి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ తాళ్ల సురేష్ వర్గానికి మధ్య వాగ్వివాదం తోపులాట చోటు చేసుకుంది. టిఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి అక్కడికి చేరుకొని పట్టణ అధ్యక్షుడైన తాను లేకుండా కార్యక్రమం ఎలా చేస్తారని అడిగాక మునిసిపల్ ఛైర్మెన్ పోకల జామున వర్గం, పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి వర్గం మధ్య తీవ్ర వాగవ్వదం జరిగింది. ఇరు వర్గాలు ఒకరిని ఒకరు నెట్టివేసుకొని ఘర్షణకు దిగారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అక్కడి నుండి పంపించడంతో గొడవ సద్దుమనిగింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలి

- పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై దూలం పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లరాదని సూచించారు. రాంగ్ రూట్‌లో ఆటోలు నడపరాదని, ఆటో డ్రైవర్ల అదరికీ లైసెన్స్ లు ఉండాలని, ఆటోలకు అన్ని పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు. రోడ్డు నిబంధనలను పాటించకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం లింగారెడ్డి, పి ఎస్ ఐ శ్రావణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుళ్లు వల్లాల రాజ్ కుమార్, సూర్య ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ జ్ఞానం : కలెక్టర్ రిజ్వాన్‌బాషా







- ఆలోచనా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి
- ఇన్‌స్పైర్ 2024-25 ముగింపు వేడుకలు
- 'సెయింట్‌పాల్స్'లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

నవతెలంగాణ-జనగామ

వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ జ్ఞానం పెంపొందుతుంది అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లాకేంద్రంలోని నెహ్రూ పార్క్ సమీపంలోని సెయింట్‌పాల్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, విజ్ఞానవంతులైన శ్రీనివాస రామానుజన్, సీవీ రామన్, అబ్దుల్‌కలాం చిత్రపటాలకు పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇన్‌స్పైర్ మనక్, జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన రెండూ ఒకేసారి నిర్వహించామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి వెళతాయన్నారు. ఇన్‌స్పైర్ అంటే ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్సూట్ ఫర్ ఇన్‌స్పైర్ రీసెర్చ్ అని పేర్కొన్నారు. విజ్ఞానం, ఆవిష్కరణ రెండు వేరువేరని, విజ్ఞానం అనేది మానవ మనుగడకు ఉపయోగపడే విధంగా ఆలోచించడమన్నారు. అలాగే ఆవిష్కరణ అంటే మానవ మనుగడకు ఉపయోగపడే వాటిని తయారు చేసుకోవడమని తెలిపారు. ఇన్‌స్పైర్ అనేది ఇన్‌స్పైర్ అవ్వని విద్యార్థుల్లో ఈ వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందిస్తుందని వివరించారు.ఆలోచనా పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఉండాలన్నారు.

భారత శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని, విజ్ఞానాన్ని మానవ మనుగడకు ఉపయోగించుకోవాలని, సైన్స్ పట్ల జిల్లాలోని విద్యార్థులందరూ ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో వైజ్ఞానిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులను, సైన్స్ అధికారులు, ఇన్స్పైర్ పరిశీలకులు పింటుహతి, ఉపాధ్యాయులను, విద్యా శాఖ అధికారులను, సెయింట్ పాల్స్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ నేపథ్యంలో ఒక గదిలో మూడు బల్బులు ఉన్నాయని, వాటిలో ఏ బల్బు కి ఏ స్విచ్ అని కలెక్టర్ ప్రశ్నఅడిగి, విద్యార్థుల్లో మరింతఆసక్తిని, ఉత్తేజాన్ని, ఆలోచనా జ్ఞానాన్ని పరీక్షించారు. అంతకుముందు ఈ ముగింపు వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు రూపొందించిన (265) ప్రయోగాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా సైన్స్ ప్రదర్శనలో (205) ప్రయోగాలు, ఇన్స్పైర్ లో (60) ప్రయోగాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శనలో సమాజానికి ఉపయోగపడే శాస్త్రీయ నైపుణ్యం కలిగిన ప్రదర్శనలను ఎంపిక చేసి, విజేత విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు మొమెంటో లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ మారియా జోసెఫ్, జిల్లా సైన్స్‌కో-ఆర్డినేటర్ ఉపేందర్, డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, మండల విద్యాధికారులు రాజేందర్, పి. నర్సయ్య రఘునందన్ రెడ్డి, కళావతి, జానకి దేవి, జిల్లా సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్లు తోట రాజు, బి. శ్రీనివాస్, నరసింహ రావు, శ్రీకాంత్ రెడ్డి, ఏపీఓ శ్రీధర్, డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు, ప్రధానోపాధ్యాయులు పి. రమేష్, మల్లికార్జున్, శోభన్ బాబు, రాజేందర్, రమేష్ బాబు, ప్రకాశం, శోభన్ రెడ్డి, మాధ్రెడ్డి, మనోజ్ కుమార్, కిరణ్, సంగీత మాధురి, హరిప్రసాద్, రామచందర్‌రావు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

సైన్స్ లేనిది సమాజానికి భవిష్యత్తు లేదని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జనగామ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సెయింట్ పాల్స్ పాఠశాలలో రెండురోజులుగా నిర్వహిస్తున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో చివరి రోజు మంగళవారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి అందుకు సంబంధించిన విషయాన్ని అడిగి విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. భవిష్యత్తు సైన్సుదేనని, ప్రతీ విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని విద్యార్థులను భుజం తట్టి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శాస్త్రీయంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థులను మరింత ప్రోత్సహించి సైంటిస్టులుగా తయారు చేసేందుకు అందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. నేటి బాలసైంటిస్టులే భవిష్యత్తు సైంటిస్టులు అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను సైన్స్ దక్పథంతో ముందుకు సాగించాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ఈ దిశగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో సహకారము అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖరరావు, మాదూరి వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

పట్టణంలో చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ

ప్రత్యామ్నాయ వ్యాపార ఏర్పాట్లు చేయకుండా తోపుడు బండ్లు, చిరు వ్యాపారులను ఇబ్బందుల పాలు చేయడం సరైంది కాదనిసీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ సభ్యులు పాముశ్రీకాంత్ అధ్యక్షతన చిరు వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మున్సిపల్ అధికారులు తోపుడు బండ్లు, రోడ్లపై కూరగాయలు, ఇతర సామాగ్రిని అమ్మే చిరు వ్యాపారులను మున్సిపల్ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పులు కుట్టుకునే వారి నుండి కూరగాయలు, ఇతరత్రా వ్యాపారాలు చేసుకునే కడుపేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా వారిబండ్లను తొలగించడం సరైంది కాదన్నారు. ఈ విధానాలను వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సహకారం లేకుండా చేసుకోవడానికి పనులు దొరకక ప్రైవేటు ఫైనాన్స్ లో అప్పులు తెచ్చి పండ్లు కూరగాయలు ఆకుకూరలు సోడా బండ్లు చెప్పులు కుట్టుకొని జనగామ పట్టణంలో రోడ్లపైన వందలాదిమంది వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. చిరువ్యాపారాలు చేసుకుని జీవనం కొనసాగిస్తుంటే ఈ కొద్దిపాటి ఉపాధిని కూడా మున్సిపల్ అధికారులు, జనగామ పోలీసులు పరుష పదజాలంతో వారి ఆత్మగౌరవం దెబ్బతినేలా దూషిస్తున్నారని అన్నారు.



జనగామ పట్టణంలోని మెయిన్ రోడ్లమీద ఉన్న మద్యం షాపులు, బార్ షాపుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు పోలీసు, మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా ?అని ప్రశ్నించారు. చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపించి వారి కుటుంబ జీవన సాగే విధంగా చూడాలని అన్నారు. ఈ విషయమై నేడు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకురాలు బండ సౌందర్య, గాదపాక దానమ్మ, నీల పద్మ, దేవరాజు ప్రమీల, ధనాల వరలక్ష్మి, పల్లెర్ల సిద్ధి లక్ష్మి, కాగితాల సునీత, చంద్రగిరి శ్రీనివాస్, చల్లశివకుమార్,ఏదు లక్ష్మి, పోతారం మమత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యార్థి దశనుంచే క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్.వెంకన్న అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సీఎంకప్ మండల స్థాయిపోటీలను జిల్లా పంచాయితీ అధికారి స్వరూపరాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా, శారీరకంగా క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. విద్యార్థులు నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, సీఐ వేణు,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో ...

లింగాలఘణపురం : సీఎంకప్ -2024లో భాగంగా గ్రామస్థాయిలో గెలుపొంది మండల స్థాయి కి ఎంపికైన క్రీడాకారులకు మండల స్థాయిలో క్రీడా పోటీలు మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.రవీందర్, ఎంపీడీవో జి.జలందర్ రెడ్డి, ఎంపీవో రఘురామకష్ణ, ఎంఈవో పి.విష్ణుమూర్తి, సూపరింటెండెంట్ బి.సీతారామ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్లు జి.కిష్టయ్య, గోర్ సింగ్, ఇంద్ర సేనారెడ్డి, అశోక్, సంజీవ, వ్యాయమ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుండి మండల స్థాయి పోటీలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

సీఎంకప్ క్రీడాపోటీల్లో భాగంగా గ్రామస్థాయిలోనిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి నేడు (బుధవారం) మండల స్థాయి ఆటలపోటీలు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించబడతాయని ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు.

వైష్ణవి పాఠశాలలో విద్యాశాఖ అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-జనగామ కలెక్టర్

ఎఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి పలుమార్లు చేసిన ఆరోపణల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు మంగళవారం స్థానిక వైష్ణవి హైస్కూల్లో తనిఖీలు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా వైష్ణవి హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తుందని కలెక్టర్ తో సహా పలుమార్లు జిల్లా అధికారులకు ఆయన ఫిర్యాదు చేశారు. అధికారులు పాఠశాల యాజమాన్య వద్ద నకిలీ ఐడికారులను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు రాగానే విద్యార్థుల దగ్గర ఉపాధ్యాయులు ఐడి కార్డ్స్ తీసుకొని దాచి పెట్టారని, చిన్నపిల్లలు విచారించి వారి దగ్గర 10 ఐడి కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. విద్యాశాఖ అధికారులనను మోసం చేస్తూ కేవలం గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ మాత్రమే వాడుతామని అబద్ధం చెప్పి తీసుకున్న పాఠశాల అనుమతులు, నిబంధనలను ఉల్లంఘించి పైన ఉన్న అన్ని ఫ్లోర్స్ ని వాడుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అభి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం చేస్తున్న తప్పులను అధికారులు గుర్తించినందున పాఠశాల అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

నవతెలంగాణ-తరిగొప్పుల

స్థానిక పోలీస్ స్టేషను మంగళవారం డీసీపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పార్థసారథిలు తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్సై శ్రీదేవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రించడంతో పాటు శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే విజిబుల్ పోలీసింగ్ తోనే సాధ్యపడుతుందన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రోకార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని తెలిపారు. ప్రజాఫిర్యాదులలో ఎటువంటి జాప్యంచేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సీఐ అబ్బయ్య, ఏఎస్ఐ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ కుబేర్ సమస్యలను పరిష్కరించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఈ కుబేర్ సమస్యను పరిష్కరించి గత కొన్ని నెళ్లుగా చెల్లించని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు ఈ కుబేరులో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కుబేరు సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయుల బిల్లులు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. కేజీబీవి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. మోడల్ స్కూల్ లోనే ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు అందించాలన్నారు. గురుకుల పాఠశాలలో టైం టేబుల్ సవరించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్పి లకు ప్రమోషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు మరిన్ని నిధులు కేటాయించాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖరరావు, శ్రీనివాసరావు, మదూరి వెంకటేష్, జయప్రకాష్, కందుల శ్రీనివాస్, కృష్ణ, మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పక్షోత్సవాల ముగింపు

జనగామ కలెక్టరేట్ :

గ్రామాల్లో సుస్థిరమైన స్వచ్ఛత కొరకే నిర్వహించిన మరుగుదొడ్ల పక్షోత్సవాల ముగింపు సమావేశం మంగళవారం కలెక్టరేట్లో జరిగింది. ఈ సమావేశంలో డిఆర్‌డిఒ వసంత మాట్లాడుతూ పారిశధ్యాన్ని అందుకోవడం మానవుని ప్రాథమిక హక్కు , గౌరవం అనే నేపథ్యంతో పక్షోత్సవాలను నిర్వహించినట్లు చెప్పారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఎస్‌బిఎం డిసి కర్ణాకర్, రాజన్న ఎంఐఎస్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త పులి సుధాకర్ భార్య పులి ప్రేమ లత అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఆయనను మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి చరవాణిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆమె భౌతిక గాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిక్షపతి, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్, డైరెక్టర్లు గిరగాని క్రాంతి, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు వెంగళరావు రాములునాయక్‌లు పాల్గొన్నారు.



గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు

ఇన్‌ఛార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యాప్తంగా 7470 మంది అభ్యర్థులకు 21 పరీక్ష కేంద్రాలు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోపో అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, అదనపు ఎస్పీ చెన్నయ్య, గ్రూప్-2, పరీక్షల ఆర్‌సీవో డాక్టర్ బలరామ్‌నాయక్, సంబధిత అధికారులతో కలిసి గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై ఇన్‌ఛార్జ్ కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (7470) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10గంటల నుండి 12.30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు డిసెంబర్ 16వ తేదీన ఉదయం10 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో హరిప్రసాద్, డీఎంహెచ్‌వో డాక్టర్ కిరణ్ కుమార్, వేముల సురేష్, తహసీల్దర్లు, గ్రూప్-2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంట్ ఆఫీసర్స్, కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలకు నోచుకోని శివారు కాలనీలు

సమస్యల వలయంలో మానుకోట పట్టణం

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న.

నవతెలంగాణ-మహబూబాబాద్

సమస్యల వలయంలో మానుకోట పట్టణం కొట్టుమి ట్టాడు తుందని, శివారు కాలనీలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని సీపీ ఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న విమర్శి ంచారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వ ర్యంలో సమస్యల అధ్యయనం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం 13వ వార్డులో మంగళవారం నిర్వహించారు. శాఖ కార్యదర్శి బోడ శంకర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొని ఇంటింటికి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈవార్డు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో చిట్టిమళ్ల ఉపేందర్, శ్రీరాములు, నాని, బ్రహ్మం, శ్రీను, వెంకన్న, వీరన్న, పిక్కి, ఆజాద్, జ్యోతి, విజయ, రఘు, వెంకటేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సమస్యలను పరిష్కరి ంచాలని, గత కొద్ది రోజుల నుండి రిపేరు పేరుతో ఆర్టీసీ బస్సులను బస్టాండులోకి వెళ్లకుండా రోడ్లపై ఆపడంతో ప్రయాణికులకు ఇబ్బం దులు కలుగుతున్నాయని సీపీఐ(ఎం) బాణాల రాజయ్య అన్నారు. మంగళవారం బస్టాండ్ దగ్గర ఆగి ఉన్న ప్రయాణికులతో రాజయ్య మాట్లాడుతూ డిసెంబర్ 10న మరిపెడ (బంగ్లా) శాఖ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈసర్వే కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు దొంతు మమత, కొక్కు శ్రీదేవి, వెంకన్న రాములు, ద్వాలి, అచ్చమ్మ, ఖాసీం, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏ ఆకుల వసంతను విధుల నుండి తొలగించాలి

డీఆర్‌డీవో పీడీకి డ్వాక్రా మహిళల వినతి



నవతెలంగాణ-బయ్యారం:

సుమారుగా రూ.10 లక్షలు కాజేసినటువంటి వీవోఏ ఆకుల వసంతను విధుల నుండి తొలగించి వారి డబ్బులు వారికి ఇప్పించాలని మంగళవారం మండల పరిధిలోని బాలాజీపేట గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు విన్నవిం చుకున్నారు. బాలాజీపేట గ్రామపంచాయతీకి చెందిన డ్వాక్రా సంఘం మహిళలు గ్రామ పంచాయతీలోని గ్రూపు సంఘాలకుగాను గత కొన్ని సంవత్సరాలుగా ఆకుల వసంత వారు తీసుకున్నటువంటి లోన్లపై కూడా అదనంగా డబ్బులు వసూలు కార్యక్రమాలు చేస్తూ అద విధంగా వారు తిరిగి కట్టేటువంటి రీపేమెంట్ లో కూడా అదనంగా కట్టిస్తూ అడిగిన ప్రతి మహిళను కూడా బెదిరింపు కార్యక్రమాలు చేస్తూ ఉండేవారని పేర్కొన్నారు. వీవోఏ ఆకుల వసంత ఇంటి వద్దనే మీటింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ వారి యొక్క ఇంటికి కూడా 3500 కిరాయి కూడా తీసుకుంటూ వారు కట్టే రీపేమెంట్ సమయంలో వారి యొక్క బ్లౌజ్ కలర్ మారినా, శారీ కలర్ మారినా, ఒక గంట ఆలస్యంగా వచ్చిన వారి మీద అక్రమంగా ఫైన్లు వేస్తూ వచ్చేవారని, ఇదేమిటని అడుగుతుంటే వారిని బెదిరించేవారన్నారు. ఈవిధంగా అక్రమ సంపాదన సంపాదిస్తూ శ్రీనిధి లోన్లు తీసుకునేటువంటి మహిళల వద్ద కూడా ఇన్సూరెన్స్ పేరు చెప్పి వారి వద్ద లక్ష రూపాయలు తీసుకున్న ప్రతి మహిళ వద్ద రూ.ఐదు వేలు ం అదనంగా వసూలు చేసుకొని వారిని, అదే క్రమంలో వారు తిరిగి చెల్లించేటువంటి నెలవారి వాయిదాలకు రూ.80 నుండి 90 దాకా అదనంగా వసూలు చేసేవారని, ఈ విధంగా చూసుకుంటే ప్రతి నెలా రూ.8 నుండి 9 వేల ఆమె కాజేస్తూ ఉండేవారని, ఈ విషయాలను సీసీలకు, ఏపీఎంకు చెప్పినప్పటికీ పట్టించుకోకుండా పెడచెవులో పెడుతూ ఆమె యూనియన్ లీడర్ ఆమెతో పెట్టుకోవద్దు అంటూ వారిని దాటవేస్తూ వచ్చేవారని, లేటుగా తెలుసుకున్న వారికి అన్యాయం జరిగిందని తెలవడంతో డీఆర్‌డీవో పీడీకి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో డ్వాక్రా మహిళలు ఝాన్సీ, రమాదేవి, సుగుణ, లక్ష్మీ ఉమ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పనిచేయాలి

దుడ్డెల రామ్మూర్తి, సీపీఐ(ఎం) మండల పార్టీ కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలం ఆవనగల్‌లో సర్వే చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు సక్రమంగా లేక, సైడ్ కాలువలు లేక, రైతులకు పట్టాలు రాక, వృద్ధులు, వికలాంగులకు, పెన్షన్లు మంజూరు కాక ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. పీహెచ్‌సీ హాస్పటల్ ఉన్న ఎంబీబీఎస్ డాక్టర్ లేకపోవడం వలన. రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. గ్రామాల్లో కోతులు, కుక్కలు, విపరీతంగా ఉండటం వలన రైతులకు పంటలు నష్టం జరుగుతున్నాయని, ఇందిరమ్మ గృహాలు దళితవాడల్లో ఇండ్లు నిర్మించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాగెల్లి సురేష్, ధర్మారపు శ్రీశైలం, వెంకటేష్, లక్ష్మి, వినోద్, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి సీఎం కప్ క్రీడలు

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పి.శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలకు తొర్రూరు ముస్తాబైందని, మండల స్థాయిలో నిర్వహించే పోటీలకు తొర్రూర్ హైస్కూల్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేశామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్‌లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎం కప్ క్రీడా పోటీలకు తొర్రూర్ హై స్కూల్ గ్రౌండ్ ముస్తాబైందని, పోటీల్లో పాల్గొనే ఔత్సాహిక క్రీడాకారులు ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, గ్రామస్థాయి, పట్టణస్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు 10, 11, 12 మండల స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నామని, మండల స్థాయిలో ప్రతిభ కనపరిచే క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తారన్నారు. జిల్లాస్థాయిలో 20 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి అక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, పీడీ ప్రవీణ్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే అగ్రహానికి గురి కాక తప్పదు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ హెచ్చరించారు. సీపీఐ(ఎం) వన్ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణం 15వ వార్డు గిరిప్రసాద్ నగర్‌కాలనీలో వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు పేదరికం నిర్మూలన మా ఎజెండా మేము అధికారంలోకొస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. అందులో భాగంగానే మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల మీద అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) నినాదంతో వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా రానున్న రోజుల్లో పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వీటిని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. 57సంవత్సరాలు దాటినా వాళ్లకు పెన్షన్లు ఇస్తానని చెప్పినా



కెసిఆర్ ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్లే ప్రజల ఆగ్రహానికి ఫామ్ హౌస్‌లో కూర్చున్నారన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. పేదలు నివసిస్తున్న కాలనీలలో సైడ్ డ్రైన్, సరైన రోడ్లు విధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వీటిని పరిష్కరించకపోతే ఎర్ర జండా ఊరుకోదని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల, మాజీ వార్డ్ కౌన్సిలర్ పట్టణ కమిటీ సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ, పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకన్న, వీరనేని సుధాకర్ రమాదేవి, రాంబాబు, నల్లమాస వెంకన్న, వినయ్, ఉమా, నిర్మల, సరిత తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిని నియమించి మందులను సరాఫరా చేయాలి

పల్లెదవాఖాన ఎదుట గ్రామస్తులతో కలిసి సీపీఐ(ఎం) అందోళన

నవతెలంగాణ-గార్ల:

పినిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన లో వైద్యుడు, రెగ్యులర్ ఏఎన్ఎంను నియమి ంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు డిమాండ్ చేశారు. సబ్ సెంటర్‌లో వైద్య సిబ్బందిని నియమించి, అన్ని రకాల మందులను సరఫరా చేయాలని సీపీఐ(ఎం) గ్రామ శాఖ అధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి మంగళవారం అందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దావఖానలో వైద్యాధికారి, ఏఎన్ఎంలు లేక బీపీ, షుగర్ లాంటి ధీర్ఘకాలిక వ్యాధులతో, ఇతర సీజనల్ వ్యాధులతో ప్రజలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెంటర్‌లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్‌కు అందించారు. ఈకార్యక్రమంలో మండల శాఖ నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎం.నాగమణి, శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, కె.బాల, జి.సీతారాం, వి.పద్మ, వి.వీరభద్రం, బి.నరేష్, ఎం.కొండయ్య, సీహెచ్.ఉపేందర్, సురేష్, సాయి, గ్రామపెద్దలు బి.ఆనంద్, ఈ.తులస్య, ఎ.భద్రు, శ్రీను, సునీల్, సుశీల, తారాసింగ్, మంగమ్మ సీతా, తులసి, లక్ష్మీ, చత్రియా, సునీతా, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ- కురవి



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చూపాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పి.మంజుల అధ్యక్షతన జరిగిన కురవి మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ఈప్రభుత్వం సంవత్సరం పూర్తి అయినా ఒక్కటి పరిష్కరించలేదన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జీవో 317తో నష్టపోయిన వారందరికీ సూపర్ న్యూమరరీ పోస్టులు కల్పించి వారిని సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, గత ప్రభుత్వం అవలంభించిన విధానాన్నే ఈప్రభుత్వం పాటించడం శోచనియమన్నారు. ఉపాధ్యాయులకు ఏకీకత సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని, పీఆర్‌సీ రిపోర్ట్ తెప్పించుకుని కనీసం 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో పూర్తి చేసిన పనులకు నిధులు విడుదల చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు విడుదల చేయాలన్నారు. ఈసమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.శైలజ, డి.వీరన్న, కోశాధికారి జి.బాలరాజు, కార్యదర్శులు బి.బాబు, ఆర్.సురేష్, రమ్య, ప్రదీప్, మాధవి, భాస్కర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గండి చెరువును పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మచ్చర్ల గ్రామ ంలోని గండి చెరువును నీటి పారుదల శాఖ ఈఈ సమ్మిరెడ్డి, డిప్యూటీ డీఈ ఉపేందర్‌లు మంగళ వారం సందర్శించారు. ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ ఆదేశాల మేరకు చెరువు అభివృద్ధిలో భాగంగా రిజర్వాయర్ చేయాలని, కావలసిన నివేదికలు అందజేయాలని ఆదేశించడంతో అధికారులు పరిశీలించారు. ఇక్కడ రైతులతో మాట్లాడారు. మరమత్తులకు అభివృద్ధికి చేసేందుకు కృషి చేస్తా మన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి









సీఐటీయూ నేతలు ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

లెప్రసి సర్వే, పల్స్ పోలియో కార్యక్రమాల బకాయి డబ్బులు చెల్లించాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లనీయకుండా సీఐటీయూ జిల్లా, మండల నాయకత్వాన్ని, ఆశ లీడర్లని, వర్కర్లని అర్ధరాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణికి అద్దం పడుతుందని ఈ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని సీఐటీయూ జిల్లా కమిటీ తరుపున జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి కోరారు. సోమవారం అర్ధరాత్రి సీఐటీయూ జిల్లా నేతలు కుంట ఉపేందర్, ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్నలతో పాటు మంగళవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ నాయకులను, ఆశా వర్కర్లను అక్రమంగా అరేస్టులు చేసి వివిధ పోలీసు స్టేషన్ లకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆశాల సమస్యలను పరిష్కరించకపోగా, వారికోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ జిల్లా, మండల నేతలతో పాటు, వివిధ మండలాల్లో ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని వివరించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు.

కురవి:

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చిన సందర్భంగా మండలంలో ఆశ వర్కర్లు, సీఐటీయూ నాయకులను సోమవారం అర్ధరాత్రి కురవి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి అరెస్టును ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు ఖండించారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాలం అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యల పై తీర్మానం పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఎస్ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ఎప్పటికీ మ ద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళి., నాయకులు సంపత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆశాల అక్రమ అరెస్టులను ఖండిస్తూ కేసముద్రం మండలం సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లా డుతూ గత 16, 17 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగా గ్రామాలలో సర్వేలు చేస్తూ గ్రామీణ పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ జీవనాన్ని సాగిస్తున్నారని, గత ప్రభుత్వం ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆయా సభలలో మేము అధికారంలోకి వస్తే ఆశాలకు నెలకు రూ.18 వేల వేతనం ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని పెండింగ్ లో ఉన్న ఇతర సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశల సమస్యలను పరిష్క రించలేదని, సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆశాల యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశాలు వెళ్లకుండా పోలీసుల అక్రమ అరెస్టులను ఖండ స్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మల్లీశ్వరి, పుష్ప, దేవేంద్ర, సువర్ణ , స్పందన, సుజాత, స్వరూప, అమత, స్వర్ణలత, పద్మ స్వరూప, అనిత, జ్యోతి, శిరీష, శారద , భాగ్యలక్ష్మి సునీత, ఉపేంద్ర, నాగ మణి, సుజాత, లావణ్య సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తూ రాస్తారోకో..

గార్ల:

హైదరాబాద్‌లో ఆశ వర్కర్ల సమస్యలపై ఆందోళన చేస్తున్న ఆశ వర్కర్లపై పోలీసులు దౌర్జన్యం ప్రభుత్వ హేయమైన చర్యకు పరాకాష్ఠ అని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. అశ వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా ఆందోళనకు బయలుదేరిన ఆశ వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో నిర్బంధించగా పోలీస్‌స్టేషన్‌కు సీఐటీయూ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు పరామర్శించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.రమణ, మండల నాయకురాలు పి.రమాదేవి, ఉమాదేవి, సుజాత, పుష్పా, ఆశ కుమారి, నాగరత్నం, నిరోషా, జ్యోతి, నమ్మి మంగమ్మ, దేవి, నిర్మల, స్వ్కాల్, భద్రమ్మ, చంద్రమ్మ, కౌసల్య, హైమావతి, అరుణ తదితరులు ఉన్నారు.

మరిపెడ:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ప్రజా సంఘాల నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని సీపీఐ(ఎం) మండల నాయకులు బోడపట్ల రాజశేఖర్ అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు చలో హైదరాబాద్‌కు తరలివెళ్లాలన్న నేపథ్యంలో మరిపెడ మండలంలో ప్రజా సంఘాల నాయకులను మరిపెడ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఇదే ప్రజాస్వామ్యమా మని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అంటూనే నిర్బంధాలను సృష్టించడం ఏంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారి అరెస్టును ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుండ గాని మధుసూదన్, కందాల రమేష్, బాణాల రాజయ్య, తదితరులు ఉన్నారు.

గీతా కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

మేకపోతుల వెంకటరమణ, కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-మహబూబాబాద్

వృత్తిలో ప్రమాదాలు నివారణకు కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా వారు హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును జూలై 14 వ తేదీన లష్కర్ గూడలో గీతా కార్మికులతో సభ నిర్వహించి విడుదల చేశారన్నారు. ఈ ఐదు నెలల కాలంలో పదివేల మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే



సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 50 వేల మంది ఉన్నారని, సభ్యత్వం లేకుండా వృత్తి చేసే వాళ్ళు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. కొన్ని గ్రామాల వారికి ఇంకా రాలేదన్నారు. వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారని, మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురు చూస్తున్నారన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా రూ.7 కోట్ల 90 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ.8 కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్ నిర్మాణం పూర్త యిందన్నారు. అందుకు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం, మిషనరీ గురించి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే దీన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గీత కార్మికులందరికీ సభ్యత్వం, పెన్షన్, సేఫ్టీ కిట్‌లు ఇవ్వాలన్నారు. ఇటీవల జరిగిన మహబూబాబాద్ జిల్లా సదస్సును జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలోగునిగంటి మోహన్, మోడం వెంకటేశ్వర్లు, బబ్బురి ఉప్పలయ్య పానుగంటి వీరస్వామి, మొగుళ్ళ యాకన్న, శీలం సత్యనారాయణరెడ్డి, మల్ల శ్రీనివాన్, గుదే వెంకన్న, గునగంటి మల్లయ్య ఆనపురం రవి, కొయ్యడి యాకన్న, గిరగాని శ్రీనివాన్, దోమటి సోమయ్య, ముంజల వీరస్వామి, రాగిపెల్లి వెంకటేశ్వర్లు, గుర్రూరు రామన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం..

నవతెలంగాణ-గూడూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలు మంగళవారం మండల కేంద్రంలో అధికారులు ప్రారంభించారు. మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో క్రీడలను ప్రారంభించారు. వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభంలో సీఐ బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డి, ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, వ్యాయామ ఉపాధ్యాయులు భిక్షపతి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, వెంకన్న, లక్ష్మి, రాణి, ప్రవీణ్, పుష్పనీలా, నాగేష్, రజితలు పాల్గొన్నారు.

అర్పణపల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను మంగళవారం అధ్యయనం చేయడం జరిగింది. ఈసందర్భంగా మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనులు చేసి డబ్బుల కోసం తీగలవేణి వెళ్లాల్సి వస్తుందని, ఆసరా పెన్షన్ల కోసం కూడా కొన్నిసార్లు తీగలవేణికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో డిగ్రీలు పూర్తిచేసి సాంకేతిక విద్యనభ్యసించిన నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తమ ఇబ్బందులు తెలియజేశారని పరిష్కారానికి, ఈప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయని, వాటికి అనుబంధంగా ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు.సంక్షేమ పథకాలు అందడం లేదని ప్రజలు తమ ఆందోళన సర్వే బందానికి తెలిపారని వాటి పరిష్కారానికి ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నీరుటి జలంధర్ సోమారపు ఎల్లయ్య అల్లుగొండ సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని జగ్గుతండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మం గళవారం సొసైటీ చైర్మన్ మూల మధూ కర్ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యంలో మట్టి, తేమ, రాళ్ల లేకుండా అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సిబ్బందికీ పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కొనుగోలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం మండలంలోనీ జాదురావుపేట గ్రామ అభ్రివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు జాదురావుపేట మాజీ సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య మం గళవారం వినతిపత్రం అందజేశారు. ఇప్పలపల్లి నుండి జాదురావుపేట చెరువు వరకు రహదారిని నిర్మించాలని, జాదురావుపేట చెరువను అభివృద్ధి పరచాలని కోరారు. గూడూరు నుండి విలాసాగర్ వరకు రోడ్డును నిర్మించాలని కోరారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని జాదురాపేట గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాజయ్య వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సదానందం గౌడ్ ఉన్నారు.

శారీరక దృఢత్వానికి క్రీడలు : సివిల్‌సప్లై డీఎం రామపతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడుతాయని మండల ప్రత్యేక అధికారి, సివిల్‌సప్లై డీఎం రామపతి అన్నారు. సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో క్రీడలను మండల ప్రత్యేక అధికారి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానిసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మండల స్థాయిలో గెలుపొంది ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఎంఈఓ మల్లయ్య, ఎంపీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, హెచ్ఎం సాంబశివరావు, కోచ్ పర్వతాల కుమార్, ఉపాధ్యాయులు, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.



ఆశావర్కర్ల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-రేగొండ

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జరిగిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఆశావర్కర్లను మంగళవారం మండల వ్యాప్తంగా రే గొండ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ మండల నాయకురాలు లీలావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేని ఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18 వేల కనీస వేతనం మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడి చేస్తున్నా వారి న్యాయమైన డి మాండ్లు నెరవేర్చపోవడం బాధాకరమన్నారు. తమ డిమాండ్లు పరిష్క రించకుంటే రానున్న రోజుల్లో నిరసన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. అరెస్ట్ అయిన వారిలో ఆశ వర్కర్లు మైస రజిత, ఎండి హసీనా, సాధన పెల్లి స్వప్న, దోపతి ఇందిరా, పుష్ప, తదితరులు ఉన్నారు.



అంకితభావంతో పనిచేయాలి : జీఎం

నవతెలంగాణ -కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీ-2 గనిలో మంగళవారం మల్టీ డి పార్ట్మెంటల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మల్టీ డిపార్ట్మెంటల్ టీం కంపెనీ స్థితి గతులు, ఉత్పతి ఉత్పదకాలు, హెచ్ఇఎంఎం మిషనరీ, సంక్షేమ పథకాలు, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ గురించి వివరించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ప్రతీ ఉ ద్యోగి కూడా అంకిత భావంతో పని చేసి కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. తద్వారా కంపెనీని లాభాల బాటలో నడిపించాలని సూచించారు. అనంతరం ఉద్యోగుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏజీఎం ఎస్.జోతి, కేటికే ఓసి-2 ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటరామరెడ్డి, ఏజిఎం(ఈఅండ్ఎం) రామ కృష్ణారెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ కిష్టయ్య, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గని మేనేజర్ కృష్ణ ప్రసాద్, ఫైనాన్స్ డిపార్మెంట్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గణేష్, సేఫ్టీ ఆఫీసర్ నజీర్, షిఫ్ట్ అండర్ మేనేజర్లు, ఇంజనీర్స్, గని సంక్షేమ అధికారి ప్రశాంత్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళ వారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, నోడల్ ఆఫీసర్ దివ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు బి మధు, కంపేటి రాజయ్య మాట్లాడుతూ సిం గరేణిలో పనిచేస్తున్న సుమారు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియాలో మాదిరిగా నెలకు రూ.24వేలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని కోరారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యం కల్పిం చాలని, మిగిలిన క్వార్టర్స్ కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని అన్నారు. వారి పిల్లలకు సింగరేణి స్కూలులో చదువుకునే అవకాశం కల్పించాలని, సిం గరేణి పర్మినెంట్ కార్మికుల వలె పండుగ సెలవులు, ఉత్పత్తి బోనస్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నుండి మడి కొండ స్వామి, రమేష్, దెబ్బేట లక్ష్మీ, శంకర్, భాస్కర్, బెంజిమెన్ రవి, సుగుణ, సరళ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-చిట్యాల



ప్రభుత్వ భూముల్ని కాపాడాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మంగళవారం భూపాలపల్లి జిల్లా ఆర్డీవోని కలిసి వినతిపత్రం అందజేశారు. చిట్యాల మండలంలోని కైలాపూర్ శివారులోని 206 సర్వే నెంబర్‌లో 10 ఎకరాల భూమి ఆక్రమించుకొని జామాయిల్ చెట్లు మామిడి చెట్లు పెంచుతున్నారని ఆరోపించారు. వీరిపై మండల తాసి ల్దార్‌కు గతంలో ఫిర్యాదు చేసినా, ప్రభుత్వ భూమిని ఆక్రమించద్దని చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించినా పట్టించుకోవట్లేదని అన్నారు. సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని నిరుపేదలకు భూమిని పంచాలని కోరారు. స్పందించిన ఆర్డీవో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగీరాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పులి సంచారం ?

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి మల్లూరు అటవీ ప్రాంతాల్లో పులి సంచరి స్తున్నట్లు ఆనవాళ్ళు ఉన్నాయని మంగపేట పోలీసులు తెలిపారు. ఆలుబాకు నుంచి మండలంలోని చుంచుపల్లి మీదుగా మల్లూరు గుట్టవైపు పులి వచ్చి నట్లు ఆనవాళ్లను ఫారెస్ట్ అధికారులు గుర్తించారని, చుంచుపల్లి రాజుపేట మల్లూరు, నీలాద్రి పేట, తిమ్మంపేట, బాలన్నగూడెం, ప్రాజెక్టు నగర్ పూరేడుపల్లి గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఒంటరిగా బయటికి వెళ్ళకూడదని, అలాగే పులి కనిపిస్తే ఎవరు హాని చేయకూడదని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

జిల్లాలో బేస్ బాల్ అసోసియేషన్ ఏర్పాటు అభినందనీయం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాదం ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- ములుగు



బేస్ బాల్ అసోసియేషన్ జిల్లాలో ఏర్పాటు చేయడం అభినందనీయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాదం ప్రవీణ్ కుమార్ అన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్ మైదానంలో ములుగు జిల్లా బేస్ బాల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్స్ ములుగు జిల్లాస్థాయి సెలెక్షన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా దేశంలో ఎక్కువగా క్రికెట్,కబడ్డీ,వాలీబాల్,హాకీ, లాంటి గేమ్స్ మాత్రమే ఆదరించేవారని అన్నారు. కానీ బేస్ బాల్ గేమ్ కూడా ఎక్కువగా ఆడే విధంగా ప్రభుత్వాలు సహకరిస్తున్నాయన్నారు. ము లుగు జిల్లా జిల్లా క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలు కల్పించి 16 ఎకరాల భూమిని క్రీడా మైదానం కోసం మంజూరు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సన్ రైజర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం, మాజీ ఎంపీపీ సుధీర్ ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ నల్లెల్ల భరత్‌కుమార్, బేస్ బాల్ కార్య దర్శి,క్రికెట్ కోచ్ తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

నవతెలంగాణ - ములుగు



విధిగా మరుగుదొడ్లను నిర్మించుకొని ఉపయో గించుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నా రు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం తన ఛాంబర్‌లో ఇన్ చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రా వు, డీపీఓ దేవ్‌రాజ్‌తో కలసి స్వచ్ఛ భారత్ కి సం బందించిన అవగాహన మెటీరియల్, గోడ పత్రిక లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ గ్రామాలలో తప్పనిసరిగా ప్రత్యేక పారి శుధ్య కార్యక్రమాలు జరిగేలా చూడాలని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతీ గ్రామం నుండి 2 నుంచి 5 టాయిలెట్లను, ప్ర తీ మండల స్థాయి నుండి 3 టాయిలెట్లను ఎంపిక చేసినట్టు చెప్పారు. జిల్లాస్థాయిలో 5 స్వచ్ఛ సుం దర్ సౌచాలయాలను గుర్తించి రాష్ట్రస్థాయి పోటీ లకు పంపినట్టు తెలిపారు. సుందరీకరణలో భా గంగా మల్లంపల్లి, చెరుకూరు, రాజుపేట కమ్యూని టీ టాయిలెట్‌లను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీకి పంపించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అనేక ఐఈసి, బిసిసి కార్యక్రమాలు గ్రామపంచాయితీ కార్యదర్శుల ద్వారా నిర్వ హించినట్టు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

సిఎం కప్ క్రీడల ప్రారంభోత్సవంలో ఎంపీడీఓ బద్రు

నవతెలంగాణ-మంగపేట



గ్రామీణ యువత క్రీడల్లో రాణించి సత్తా చాటాలని ఎంపీడీఓ బద్రు అన్నా రు. మంగళవారం మండలంలోని తిమ్మంపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ మండలస్థాయి క్రీడలను మండల విద్యాధికారి పొదెం మేనకతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు నేటి నుండి మూడు రోజులపాటు కొనసాగనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వ హించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయికి ఎంపిక చేసి మూడు రోజులపాటు క్రీడలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై ఆసక్తి కలిగి ఉండి క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మంగపేట



యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాంగ్రెస్ పార్టీ మం డల శాఖ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సిఎం కప్ క్రీడల్లో భాగంగా ఆదివారం మండలంలోని చెరుపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీ బాల్ క్రీడను వెంకటేశ్వర్లు ప్రా రంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరు ఆటల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని ఆదినారాయణ పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి : సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ అధికారులు మెరుగైన సేవలు అం దించాలని జాతీయ మిర్చి టాస్క్ ఇటీవల మంగపేట ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. మండల నూతన తహసీల్దార్ తోట రవీందర్‌ను మం గళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాసిరెడ్డి సాంబ శివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం సాంబశివరెడ్డి మా ట్లాడుతూ నూతన తహసీల్దార్ మండలంలో సమగ్ర సర్వే విజయవంతంగా నిర్వ హించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేరళ నుండి ప్రత్యేకంగా తెప్పించిన సుగంధ ద్రవ్యాలను తహసీల్దార్‌కు బహుకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జుబురు మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బండారపు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నరసింహమూర్తి, ధరణి ఆపరేటర్ తోలేం నరేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంగళ బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మండలస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీ స్థా యిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులతో మంగళవారం మహాదేవపూర్ మండలం కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండలస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. జెడ్పీ సీఈఓతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) విజయలక్ష్మి, హాజరై పోటీలను ప్రారంభించారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు శా రీరకంగా, మానసికంగా ఉపయోగపడతాయని అన్నారు. మండల స్థా యిలో గెలుపొందిన వారిని జిల్లాస్థాయికి, జిల్లాస్తాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేస్తారని అన్నారు. సీఎం కప్-2024 క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహాదేవపూర్ ప్రత్యేక అధికారి వీరభద్రయ, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రకాష్ బాబు, డి ప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ రాణిబాయ్, మాజీ సర్పంచ్ కోట రాజబాబు, పీఈటీలు, వివిధ గ్రామపంచాయతీలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.



హక్కుల గురించి తెలియకపోవడమే వెనుకబాటుకు కారణం

ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్

హక్కుల గురించి తెలియకపోవడమే వెనుకబాటుకు కారణమని మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాల్‌లో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకునే బాధ్యత అందరి పై ఉన్నదని అన్నారు. హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు. మానవ హ క్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రీనివాస్, కల్చరల్ ఇన్‌చార్జి డాక్టర్ రాజు, ఎన్ఎస్ఎస్ పిఓ వీ పరశురాములు, శాఖమూరి రవీందర్, డాక్టర్ ఈ మాధవి, డాక్టర్ టి రజిత, రాజేందర్ పాల్గొన్నారు

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

ఎస్ఐ అచ్చా కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



శీతాకాలం పొగ మంచు దట్టంగా కురుస్తున్నందున ప్రమాదాల నివార ణకు వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ అచ్చ కమలాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నేషనల్ హైవే 163 రహదారిని రాత్రివేళ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు లైట్లు, ఇండికేటర్లు సరిగ్గా వెలిగేటట్టు చూసుకోవాలని అన్నారు. పొగమంచు లో అతివేగం తగదన్నారు. వాహనదారులు వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఆపరాదని, ఆపితే లైట్లు, ఇండికేటర్లు వేసుకోవాలని చెప్పారు. ఏదైన అత్యవసరం ఉంటే పస్రా పోలీసులను 8712670085, 8712670086 లో సంప్రదించాలన్నారు.

జ్ఞానం, నైపుణ్యాల మెరుగుదలకు శిక్షణ

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్

నవతెలంగాణ - ములుగు

జ్ఞానం, నైపుణ్యాలను మెరుగుపరచుకునే సామర్థ్యం పెంపొందదానికి శిక్షణ ఉపయోగపడుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం మీటింగ్ హాల్‌లో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపై ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎంహెచ్ఓ హాజరై మాట్లాడారు. గర్భిణులకు మెరుగైన సేవలు అందించాలని, సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ వైద్య సేవల పై ప్రజల నమ్మ కాన్ని పెంపొందించాలని కోరారు. జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ పవన్ కుమార్, జిల్లా శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి రణధీర్, రాష్ట్రం నుంచి విచ్చేసిన మాస్టర్ ట్రైనీస్ పాల్గొన్నారు. శి క్షణ శిబిరంలో డాక్టర్ సంతోషిని, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సౌజన్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్, డెమో ఇన్‌చార్జి సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు పూర్ణ, సంపత్ రావు, తల్లి ఆరోగ్యం పోషకాహార మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, డీడీఎం ప్రవీణ్, డీఈఓ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలో బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాలెపు శ్రీను, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి భవన్ ముందు సోనియా గాంధీకి గుర్తుగా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్ర హాన్ని మార్చేసి, కొత్త విగ్రహాన్ని ప్రతి ష్టించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి హెూదా మర్చిపోయి ఇష్టారీతిన వ్యవహరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసల ఫోరమ్ అధ్యక్షులు విజయ రామ్‌నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మోహన్, యూత్ అధ్యక్షులు కోకిల మహేష్, భాస్కర్ ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు వేల్పూరి సత్యనారాయణ రావు, మాజీ ఎం పీటీసీ సురేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

రామప్ప దేవాలయంను ఎంసిహెచ్ఆర్ డీఐటి అధికారుల సందర్శన

నవతెలంగాణ - ములుగు (వెంకటాపూర్)

వెంకటాపూర్ మండలంలోని పాలపేట గ్రామంలో రామప్ప దేవా లయంను మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ ఏఎస్ఓ, సిసిఎస్ అధికారులు సందర్శించారు.ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని వారు కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసీహెచ్ ఆర్ డిఐటి అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి శంకర్, రవి, తదితరులు ఉన్నారు.

రామాలయంను ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కవిత సందర్శన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల ఇన్‌స్పెక్టర్ నందనం కవిత సందర్శించారు. ఆలయ అర్చకులు నాగేశ్వరావు శర్మతో గుడికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఆలయానికి ఎన్ని రకాల భూములు ఉన్నాయని, ఆలయంలో జరిగే పూజాది కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ఆలయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్ కోశాధికారి దీనబంధు స్వామి ఆలయాన్ని ఎం డోమెంట్ పరిధిలోకి చేర్చాలని కోరారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో కవితను సన్మానించారు.

విద్యార్థులకు గైడ్స్ పంపిణీ

నవతెలంగాణ - ములుగు



పూర్వ విద్యార్థులు పత్తిపల్లి గ్రామానికి చెందిన కురెందుల రవీందర్ జెడ్పిహెచ్ఎస్ పత్తి పల్లిలో మంగళవారం పదవ తరగతి చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ బహుకరించారు. పూర్వ విద్యార్థులు నాగుల జనార్ధన్, గ్రామస్తులు ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమలత, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ రెడ్డి ఎంపిక

ప్రధానోపాధ్యాయులు కె మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చల్వాయికి చెందిన బి శ్యాంసుందర్‌రెడ్డి జాతీయస్థాయి కార్యక్రమానికి ఎంపిక కావడం గ ర్వంగా ఉందని ప్రధానోపాధ్యాయుల కే మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పాఠ శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడారు. పాఠశాల ఆధారిత కెరీర్ అభివృద్ధి కార్యక్రమాలపై వినూత్న పద్ధతులు-అనుభవాలు అనే అంశంపై ఈ పేపర్ ఎంపికైందని అన్నారు. జాతీయస్థాయి ప్రదర్శన 2025 జనవరి 30 31వ తేదీలలో మైసూరు నగరంలోని రీజినల్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో జరుగుతాయని అన్నారు. ఈ ప్రదర్శనకు ఎంపికైన ఉపాధ్యాయుడు శ్యాంసు ందర్ రెడ్డి కృషి మరువలేనిదన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, రమాదేవి, శ్రీనివాసరావు, వెంకటరమణమూర్తి, శంకరయ్య, సుధాకర్, సారయ్య బాబు దొర, అన్నపూర్ణ, శ్రీదేవి, స్వాతి, అవంతిక ఆయనను ప్రశంసించారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

నవతెలంగాణ - ములుగు



ములుగులో మంగళవారం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాలు మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల వేడుకలు మండల అధ్యక్షులు వీరమల్ల రామ స్వామి(రాము), ములుగు పట్టణ అధ్యక్షులు ఉప్పుల కోమల ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు పం డ్లు పంపిణీ చేశారు. ములుగు ప్రభుత్వ ప్రధానాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు మాట్లాడుతూ ప్రతి పౌరుడు వారి హక్కులు, బా ధ్యతల గురించి తెలుసుకోవాలన్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావని అన్నారు. పేదల సమస్యల పరిష్కారమే ధ్యే యంగా, అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ఎన్‌హెచ్‌ఆర్‌సి పాటు పడుతోందని చెప్పారు. జిల్లా నాయకులు కోడిపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, బొచ్చు రాజేందర్, సంయుక్త కార్యదర్శి కూరాకుల బాలక ష?, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శీను, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గంపల శివకుమార్, నాయకులు సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్ హేయమైన చర్య

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రజాపాలన చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం నాలుగు గంటలకే ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించడం హేయమైన చర్య అని ఆశా వర్కర్ల నాయకులు నాగమణి, మంజుల, రమ, రజిని అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్ కోసం పోరా డుతున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం అరెస్టు చేయడం ఆటవిక చర్య అని, దీనిని ఖండిస్తున్నామని తెలిపారు. ఆశ వర్కర్లకు పోలీసులు చేత నోటీసులు ఇప్పించడం, గృహనిర్బంధాలు చేయడం నిరంకుశ పాలనను తలపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ సమా న వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, కవిత, అరుణ, రజిని, కొత్తూరు కవిత, జయ, స్వరూప, రత్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
బుధవారం డిసెంబర్ 11, 2024



నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

ప్రజా సంఘాల జేపీసీ చైర్మన్ ఎం భిక్షపతిగౌడ్

నవతెలంగాణ - ములుగు

అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఎం భిక్షపతిగౌడ్ కోరారు. ములుగు జిల్లా కేంద్రంలోని నిరుపేదలు మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేదలు గత 20, 30 సంవత్సరాలుగా కిరాయి ఇంటిలో నివసిస్తున్నారని, కనీసం ఇంటి అద్దె కట్టే పరిస్థితిలో లేరని అన్నారు. అర్హులైన నిరుపేదలకు కనీసం ఇంటి స్థలం ఇచ్చినచో కనీసం గుడిసె అయిన వేసుకొని జీవనం కొనసాగిస్తారని అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, గద్దల, లక్ష్మి, మున్ని, సరోజన తదితర మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

నాయక పోడ్‌లు ఆదివాసీలే...

నాయక పోడ్ దెబ్బ వర్కింగ్ కమిటీ సభ్యులు బొల్లెం సారయ్యనాయకపోడ్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని వెంకటాపురం (నుగూరు) మండలం కొత్త కొండాపురం లోని నాయక పోడ్ కుటుంబాలు అందరు ఆదివాసీలేనని, నాయక పోడ్ దెబ్బ వర్కింగ్ కమిటీ సభ్యులు బొల్లెం సారయ్యనాయకపోడ్ అన్నారు. గతంలో మాదిరిగానే కుల సర్టిఫికెట్లు కొనసాగించాలని కోరుతూ మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్‌కు విన్నవించారు. నాయకపోడ్ దెబ్బ యువసేన విభాగం ములుగు జిల్లా కార్యదర్శి, బనారి సమ్మయ్య నాయకపోడ్‌తో కలిసి సారయ్యనాయకపోడ్ మాట్లాడారు. కొత్త కొండాపురం గ్రామంలో ఉన్న నాయకపోడ్ కుటుంబాలన్నీ ఆదివాసీ లేనని అన్నారు. గత 50 సంవత్సరాలుగా ఎమ్మార్వోలు ఇస్తున్నట్టుగా షెడ్యూలు తెగలుగా గుర్తిస్తూ కులం సర్టిఫికెట్లను యధాతధంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దళిత రత్న అవా ర్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ గాలి సమ్మయ్యనాయకపోడ్, భద్రాచలం నియోజక వర్గ ఇంచార్జ్ పూజారి లక్ష్మన్ నాయక పోడ్, నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇండ్ల సమ్మయ్య నాయకపోడ్, నాయకపోడ్ దెబ్బ యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గోనే లక్ష్మన్ నాయకపోడ్, ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామన్ననాయకపోడ్, పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కాలువ వెళుతున్నందున జిల్లా నుంచి అధికారులు నేడు వస్తున్నారని, వారి సర్వేకు రైతులు సహకరించాలని సూరారం గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాదేవపూర్ మండలంలోని సర్వేనెంబర్ 68, 72, 76 ముక్తిపెల్లి, లక్ష్మీపూర్ శివారు రైతులు వారి భూముల వద్దకు వచ్చి అధికారులకు సహకరించాలని కోరారు.

బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ ప్రదర్శనకు సర్వం సిద్ధం

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

2024 - 25 విద్యాసంవత్సరానికి గాను నిర్వహించ తలపెట్టిన బాల వైజ్ఞానిక సదస్సు, 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను ఇన్స్పైర్ పథకానికి ములుగు జిల్లాలో సెలెక్ట్ అయిన 23 ప్రాజెక్టుల ప్రదర్శనకు జాకారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణం సిద్ధం చేసినట్లు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మంగళవారం తెలిపారు. గత విద్యా సంవత్సరం ములుగు జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఇన్స్పైర్ పథకానికి సంబంధించి ప్రతి పాఠశాల నుండి ప్రాజెక్టులు నమోదు చేసుకున్నాయన్నారు. జిల్లా నుండి 23 ప్రాజెక్టులు ఎంపికైనట్లు తెలిపారు.వీటిని తప్పనిసరిగా



గైడ్ టీచర్లు విద్యార్థులను వెంట తీసుకొని వచ్చి ప్రదర్శన చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల్లో దాగివున్న శాస్త్రీయ ద కృథాన్ని, నూతన ఆవిష్కరణను బహిర్గతనం చేసే దిశగా బాల వైజ్ఞానిక సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధి పాఠశాలలు 6 నుండి 12వ తరగతి విద్యార్థులకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శనకు తీసుకురావాలని ఆదేశించారు. ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం అవసరమైన అన్ని కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రదర్శనకు వస్తున్న విద్యార్థులు గైడ్ టీచర్లు డిసెంబర్ 11వ తేదీన ప్రదర్శన స్థానంలోనే ఉండేలా ఏర్పాట్లు చేసుకొని రావాలని సూచించారు. విద్యార్థులను సైన్స్ సెమినార్‌కు కూడా సిద్ధం చేసి తీసుకు రావాలని తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని మంత్రి ధనసరి సీతక్క ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రదర్శనకు హాజరయ్యే విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ప్రదర్శన అంశాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.

మేడారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ -తాడ్వాయి





వచ్చే ఏడాది ఫిబ్రవరి పదో తారీకు నుండి 15 తారీకు వరకు జరుగు మినీ మేడారం జాతరకు ముందస్తుగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వన దేవతలను దర్శించుకుని విడిది ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ కవర్లు కళేబరాలను వదిలేసి వెళుతున్నారు. ములుగు జిల్లా పంచాయతీ అధికారి ఓంటేరు దేవరాజ్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ మేడారంలో ముందస్తు పారిశుధ్య నిర్వహణలో భాగంగా గత వారం రోజుల నుండి రాజమండ్రికి చెందిన 60మంది కూలీల ద్వారా మేడారంలో ప్రత్యేక పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మేడారం, రెడ్డిగూడెం, జంపన్న వాగు, ఆర్టీసీ బస్టాండ్ చిలకలగుట్ట, కొంగల మడుగు, శివరాం సాగర్ ఏరియా, ప్రాంతాలలో రోడ్ల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, సైడ్ కాలువలు క్లీన్ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గుడి చుట్టు పక్కల, తాడ్వాయి రోడ్డు మార్గం, కాటేజిలలో కూడా పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ కుమార్ దగ్గర ఉండి పరిసరాలు పరిశుభ్రం చేయిస్తున్నారు.



ఉపాధి హామీ

సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో 16వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి వివిధ రకాల పనులను చేసినట్లు అధికారులు వెల్లడించారు. బృందాలతో డిఆర్పీలు ఎస్ఆర్పీలు బిఎస్లు గ్రామాల్లో పనులు తనిఖీ చేశారు. పనుల్లో అవకతవకలను వెల్లడించారు. అడిషనల్ డిఆర్డిఓ ములుగు వెంకటనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు చేపట్టిన పనుల్లో అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి జరిమానా విధించారు. రూ.66,310 రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన వాణి, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్(డివిఓ) సాంబయ్య, ఏపీవో అనిల్, ఎస్ఆర్పి రమేష్, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు ఉపాధి హామీ లేబర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 9 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు

జిల్లా కలెక్టర్ దివాకర


నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లాలో గ్రూప్- 2 పరీక్ష (ఆబ్జెక్టివ్ టైప్) 9 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టిక్కెట్లు ఈనెల9 నుండి డౌన్లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచామన్నారు. ఈనెల 15న ఎఫ్ఎన్ అండ్ ఏఎన్, 16న ఎఫ్ఎన్, ఏఎన్ పరీక్షలు ఉంటాయన్నారు. ఎఫ్ఎన్ సెషన్ కోసం ఉదయం 08:30 నుండి, ఏఎన్ సెషన్ కోసం మ ధ్యాహ్నం 1:30 గంటల నుండి పరీక్షా కేంద్రం లోకి అనుమతిస్తారన్నారు. గేట్లు మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడరన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఐడి కార్డు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టిక్కెట్లో అస్పష్టమైన, తగని ఛాయాచిత్రం ఉన్నట్లయితే, అభ్యర్థులు చివరిగా అధ్యయనం చేసిన సంస్థ గెజిటెడ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ధృవీ కరించబడిన 3 పాస్పోర్ట్ సైజు ఫోటోలను విధిగా తీసుకురావాలి అన్నారు. అభ్యర్థి పరీక్షకు కనీసం ఒక రోజు ముం దు పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని అన్నారు.

మొదటి జాతీయ సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్



76వ అంతర్జాతీయ మానవ హక్కుల దినో త్సవం పురస్క రించుకొని ఎన్‌హెచ్ఆర్సి ఎన్జీవో జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు అధ్యక్షతన మొదటి జాతీయ సమావేశం జగి త్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మి నరసింహ పంక్షన్ హల్ ప్రాం గణంలో మంగళవారం జరిగింది. కేంద్ర సమాచార హక్కుమాజీ కమీషనర్, నల్సార్ న్యాయ విద్యాలయం డీన్ మాడభూషి శ్రీధర్ పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన వారికి సన్మానాలు ప్రశం స పత్రాలు అందించారు. కార్యక్రమంలో మహాదేవపూర్ మం డల అధ్యక్షులు సుంకె మధు, వైస్ ప్రసిడెంట్ మెరుగు నరసింహ స్వామి,ప్రధాన కార్యదర్శి గోగుల నాగేందర్, కార్యవర్గ సభ్యులు వెంకటరమణ రావు, వెన్నంపల్లీ మహేష్, కారెంగుల బాపురావు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీలో నలుగురికి చోటు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ లోకి కాజీపేట మండలం నుంచి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు తో పాటు మరో ముగ్గురికి చోటు లభించింది. టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శులుగా చుంచుకాల లింగారావు, కె.సదానందం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా బి.బ్రహ్మచారిలకు చోటు దక్కింది. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన అందరికీ కతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రికి పరికరాల వితరణ

నవతెలంగాణ-కమలాపూర్

వాతావరణంలో చలితీవ్రత వల్ల చిన్నపిల్లలు, వృద్ధులకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వైద్యసేవలు అందించడంలో ఉపయోగకరంగా ఉండే నెబులైజర్‌లను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధి కార ప్రతినిధి బండి వినయ్‌సాగర్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూపాక అనిల్, గుడి కందుల మధు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి యాదవ్ పిలుపు ఇచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14, 15, రెండు రోజులు శిక్షణ తరగతులను స్టేషన్ ఘన్ పూర్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

దళిత హక్కులే మానవ హక్కులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజంలో మనిషిని మనిషిగా చూడనిరాకరించిన మానవ సమాజం లో దళితులకు హక్కులను ప్రసాధించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని దళితుల హక్కులే మానవ హక్కులని,వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే అసలైన లక్ష్యమని ఉద్యమించాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. మంగళవారం మండలంలో దేవన్నపేటలో బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డిబిఎఫ్ నాయకులు ఇసంపల్లి కిరణ్,చుంచుకృష్ణ, క్రాంతి, సందెల పౌలు, అరే సంతోష్, రాజయ్య,చంటి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీఓస్ జిల్లా ఉపాధ్యక్షునిగా లోకేందర్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టీ ఎస్ జీ ఓస్ యూనియన్ ఉపాధ్యక్షునిగా కేఎంసీలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే. లోకేందర్ రెడ్డి నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ నియామక పత్రం అందజేయగా టీఎన్జీవో జిల్లా కార్యవర్గం లోకేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేందర్ రెడ్డి తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, జిల్లా కార్యవర్గానికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్ ,కత్తి రమేష్, రాము నాయక్, మొయిస్ ,లక్ష్మీప్రసాద్ జిల్లా నేతలు సురేష్, భగవాన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, భరత్ అనుప్, ప్రణయ్, పథ్వి, అశోక్ వెంకన్న, రమేష్, శ్రీనివాస్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్‌కు సేవా రత్నం జాతీయ అవార్డు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తికి చెందిన బొమ్మకంటి రాజేందర్ సేవా రత్నం జాతీయ అవార్డుకు ఎంపిక అయ్యారు. బొమ్మకంటి సుగుణ చేరాలు ప్రథమ సంతానం రాజేందర్ ఐటిఐ పూర్తి చేసి జెన్కోలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తూ అవసరతలో ఉన్న వారికి మిత్రుల సహకారంతో చేయూతనందించగా రాజేందర్ చేస్తున్న సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ సంస్థ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, మాజీ ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్ తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు రాజేందర్ కు అభినందనలు తెలియజేశారు.

అడవి జంతువుల వేటగాళ్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటలోని తాళ్లకుంట చెరువు మత్తడి వద్ద మంగళవారం పక్షులను, ఉడతలను వేటాడడానికి వేటగాళ్లు ప్రయత్నం చేస్తుండగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ జిల్లా సభ్యుడు మారపల్లి సునీల్ అడ్డుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

పత్తిపాకలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో అపోలో రిచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జావీద్ 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసర వైద్య సేవలకు ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. పరకాల పట్టణానికి చెందిన సంధ్య నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఆర్ జనరల్ మేనేజర్ సుమన్ రావు, వైద్య సిబ్బంది అజయ్, స్వాతి, సోనా, శ్రీలక్ష్మి, కుమార్, హరికష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

టీఎంఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ తల్లి పల్లెబోయిన ఉపేంద్ర మృతి విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కంటాత్మకూర్‌లో పరామర్శించారు. ఆయన వెంట శానబోయిన రాజ్ కుమార్, సూదాటి వేంకటేశ్వర రావు,కొత్తూరు గోవర్ధన్, మామిడి దేవేందర్, శివలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండగ్రామానికి చెందిన పూరెల్ల కొమురయ్య అనారోగ్యం తో ఇటీవల మరణించారు. కొమురయ్య కుమారుడు రమేష్ తో పాటు 1999-2000లో 7వ తరగతి చదువుకున్నం శంకర్ రావు, పట్టాభి, వెంకటేష్, చిరంజీవి, తిరుపతి మంగళవార ం 50 కేజీల బియ్యాన్ని అందించారు.

ఏసీపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

పరకాల నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన చిర్ర సతీష్ బాబుని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు చందా కుమారస్వామి, తిప్పర్తి సాంబశివ రెడ్డి, భీముడి నాగిరెడ్డి, పోషాల అశోక్ గౌడ్, శనిగరపు భద్రయ్య, చాగంటి రమేష్, కొమ్ము‌రాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

దామెర : మండలంలోని ఊరుగొండకు చెందిన సాధు అంజి ఇటీవల మరణించగా వారి కుటుంబానికి కాంగ్రెస్ శ్రేణులు రేవూరి మిత్ర మండలి తరుపున 50 కిలోల బియ్యాన్ని అందించారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అమానుషం

నవతెలంగాణ-లింగాలఘనపురం

రాజకీయ కక్షతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అమానుషం అని మాజీ ఎమ్మెల్యే రాజయ్య మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాజయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కేవలం కేసీఆర్ పైన కక్షతోనే ఇలాంటి రాజకీయ మార్పులు చేస్తూ, తెలంగాణ చరిత్రను, సంస్కృతిని కించపరిచే పనులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, యాదగిరి, భాగ్యలక్ష్మి, శ్రీవారి, రామచంద్రయ్య సోమిరెడ్డి, రవి, హరికృష్ణ పాల్గొన్నారు.

నర్మెట్ట : తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ నాయకులు తెలంగాణ తల్లికి అపచారం చేశారని మాజీ ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. మంగళవారం నరమెడ మండల కేంద్రంలోని ఉన్న ప తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలతో పాటు పంచామత అభిషేకాలులి చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మూరు?లు చేసిన అపచారానికి, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ చరిత్ర తెలవదు అని తెలంగాణ తల్లిని వేడుకుందాం%ొ% క్షమించమని అన్నారు.

ఈ కార్యక్రమంలో శివరాజు అగా రెడ్డి, గుండేటి రాజశేఖర్, జయరాం నాయక్, సుధాకర్ రాజు కిషన్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆదానీ అవినీతిపై విచారణ జరిపించాలని సీపీఐ ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గౌతమ్ ఆదానీ అవినీతిపై న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సీపీఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని అవినీతి ఆదానీని అరెస్టు చేయాలని, అధిక ధరలను నియంత్రించాలని నినాదాలు చేశారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, దేశంలోని ప్రజా సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ శక్తులతో అంటగాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, కండె నర్సయ్య, కామెర వెంకట రమణ,కొట్టె వెంకటేష్, దామెర సుదర్శన్, గోకుల రాజయ్య, లావుడ్య రమాదేవి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత : జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ



నవతెలంగాణ-నయీంనగర్

అంతర్జాతీయ మానవ హక్కుల రోజు సందర్భంగా మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ , హనుమకొండ సంయుక్తంగా న్యాయ సేవా సదన్ బిల్డింగ్‌లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మెన్ వి.బి.నిర్మలాగీతాంబ మానవ హక్కుల రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు మానవ హక్కులు అనే పదం కేవలం సమావేశాలకు పరిమితమవుతుంది, కానీ సామాన్యుడికి కూడా ఈ పదం నిర్వచనం మానవ హక్కులు, విధులు, సదుపాయాల గురించి తెలియజెప్పే ప్రయత్నం విద్యార్థులు తీసుకోవాలని తెలియజేశారు. మౌలిక హక్కులకు భంగం కలిగించే వారిని చైతన్యం కలిగిన పౌరులు నిలదీసిన భారతదేశం యొక్క రూపురేఖలు మారుతాయని తెలిపారు. భారత దేశంలో ఇప్పటికీ పల్లెటూళ్లలో విద్యుత్, తాగడానికి నీరు అందుబాటులో లేక పోవడానికి కారణం వారికి మానవ హక్కులపై అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు. పేదరికం కారణంగా విద్య వైద్యం అందక నిరక్షరాస్యత తమ బాల్యాన్ని బాలకార్మికులుగా మార్చు కోరాదని న్యాయసేవాధికార సంస్థలను ఆశ్రయించి వారు అక్షరాస్యులుగా, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలియజేశారు.

మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు కోర్టులే కాకుండా మానవ హక్కుల కమిషన్ లు కూడా కషి చేస్తున్నాయని తెలియజేశారు. ఎటువంటి న్యాయ సలహాల కైననూ న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయపరంగా లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ విషయాలపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, జాతీయ మనోహక్కుల కమిషన్ చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణ దేవి, న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయికుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ మెంబర్లు సిరికొండ సంజీవరావు, దుస్స జనార్దన్, వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు మనవ హక్కుల కమిషన్ నుండి కొంగర అనిల్, సత్య, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 80 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇంటర్మీడియట్ లో 80 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఆయన జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులు (4500), రెండో సంవత్సరం విద్యార్థులు (5000)గా మొత్తం (9500) మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొదటి, రెండవ సంవత్సరంలో చదువుతున్న అన్ని కోర్సుల విద్యార్థులకు జనవరి 10న అన్ని సబ్జెక్టుల వారీగా 25 శాతం సిలబస్ తో మాక్ టెస్ట్ నిర్వహించాలని, అలాగే 50 శాతం సిలబస్ తో జనవరి 23 లేదా 24వ తేదిన రెండో మాక్ టెస్ట్ ఉంటుందని, ఫిబ్రవరి మొదటి వారంలో 75 శాతం సిలబస్ తో మూడో మాక్ టెస్ట్ ను, ఫిబ్రవరి మూడవ వారంలో 100 శాతం సిలబస్ తో నాల్గవ మాక్ టెస్ట్ ను పారదర్శకంగా నిర్వహించాలని, వాటిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను పర్యవేక్షించాలని తెలిపారు. గత నాలుగు, ఐదు ఏళ్ల పూర్వ పేపర్ లను రివిజన్ చేయించాలని సూచించారు. ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించాలని, ఈ ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించిన అధ్యాపకులను, ప్రిన్సిపాల్ లకు, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అంతకుముందు టీజీ ఈ-పాస్ పోర్టల్ లో ఎస్సీ పోస్ట్ అండ్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లకు సంబంధించి విద్యార్థుల వివరాలను ఆన్లైన్ నమోదు ప్రక్రియ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లకు అవగాహన కల్పించారు. ఈ సమీక్ష సమావేశంలో బీ సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, డీఎస్డబ్ల్యూడీఓ విక్రమ్, ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి నేతల పాలాభిషేకం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జిలుగుల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం జాతి అస్తిత్వ ఆత్మ గౌరవ ప్రతిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మహిపాల్ రెడ్డి, సాతూరి శంకర్, తంగెడ మహేందర్, గొల్లె మహేందర్, రావుల ప్రదీప్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్ రావు, వేముల శ్రీనివాస్,తిరుపతి, జంపయ్య, చంద్రయ్య, లింగారెడ్డి, భాస్కర్, ప్రవీణ్, రామ్ రెడ్డి, కుమార్, దేవాన్ రెడ్డి, రమేష్,రాములు,తిరుపతి, సమ్మిరెడ్డి, శ్యామల్‌రెడ్డి, రాణి, రాజమ్మ పాల్గొన్నారు.

హసన్ పర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తొలగించడం అన్యాయం అని బిఆర్ఎస్ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి ప్రతిమకి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగాల విక్టరీబాబు, చంద్రమోహన్, చల్లా వెంకటేశ్వర రెడ్డి, అటికం రవీందర్, నద్దునూరి నాగరాజు, సూరం వాసుదేవరెడ్డి, చుంచు విజేందర్, చుంచు రవి,జెట్టి రాజేందర్,మూల దేవేందర్, తోట నాగరాజు, గరిగే మురళి పాల్గొన్నారు.

నడికూడ : పరకాల నియోజకవర్గం బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు సాంబశివరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదష్టకరమన్నారు.

మండలాల్లో సీఎంకప్ క్రీడా పోటీలు ప్రారంభం





నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడోత్సవాలను ఆత్మకూర్ మండల ప్రత్యేక అధికారి, మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి. రాజేందర్ ప్రారంభించారు. క్రీడల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ లాంటి క్రీడలను మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారుల తో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ఎంఈఓ విజయ్ కుమార్, స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ విమల, పిడి గ్రేసి, రజిత సురేష్ మండల ఇంచార్జ్ రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీడీవో ఫణీచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం మండల స్థాయి సీఎంకప్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్లు గీత, కమలా కర్, రంజిత్, కుమార్, జ్యోతి, తరంగిణి, సత్యనారాయణ, మమత, సతీష్, స్రవంతి, ధన్పాల్‌లు విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, యోగాపోటీలను నిర్వహించారు. అత్యు త్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్లు తెలిపారు.

ధర్మసాగర్ : శ్రద్ధ ఆసక్తులే ప్రతి విజయానికి మూలమని క్రీడల ప్రత్యేక అధికారి ప్రశాంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా క్రీడాపోటీల కన్వీనర్ ఎంపీడీవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎంకప్ 2024 మండలస్థాయిలో పోటీలను మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు,చదువుల పట్ల, ఆట పాటల పోటీల పట్ల శ్రద్ధ ఆసక్తులను చూపినప్పుడే విజయాలను అందుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై జాన్‌పాషా, ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, ఎంపీఓ అఫ్జల్, పంచాయతీకార్యదర్శులు, హెచ్‌ఎంలు, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.


హసన్‌పర్తి : క్రీడలతో శారీరక దఢత్వంతో పాటు మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందని హసన్ పర్తి మండల ప్రత్యేక అధికారి వెంకటేశం అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీఫ్ మినిస్టర్ కప్ -2024 క్రీడోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్ శివకుమార్, ఎంపీవో కర్ణాకర్ రెడ్డి, మండల స్పోర్ట్స్ ఇన్ ఛార్జ్ రమేష్, హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్, పిఈటి, విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : సీఎంకప్ క్రీడోత్సవాలు మండలంలో ప్రారంభమయ్యాయి. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ లాంటి క్రీడలను మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులతో పోటీలు నిర్వహించారు. క్రీడలను మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఆర్.బాలరాజు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈఓ రాజేష్ కుమార్, ఎంపీఓ రంగాచారి, పిడి దేవేందర్, లక్ష్మీ నారాయణ, రాజేశ్వర్ మండల ఇంచార్జ్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు మనోహర్,నరేష్ ,సరళ పాల్గొన్నారు.

నిలువనీడ లేని మాకు డబల్ బెడ్ రూం ఎందుకివ్వరు

డబల్ బెడ్ రూం ఇంట్లోకి వెళ్లి తాళం పెట్టి ఆందోళన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తమకు నిలువ నీడలేదని, ఆస్తులు పాస్తులు ఏం లేవని దయతో తమకు ఇల్లు కేటాయించి న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేసిన ఘటన మండలంలోని రాఘవాపురంలో మంగళవారం జరిగింది. వివరల్లోకెళితే గ్రామంలో 40 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించారు. గత ప్రభుత్వంలో మొదటి విడతగా 33 ఇండ్లు పంపిణీ చేశారు. కాగా అదే గ్రామానికి చెందిన రావుల రజిత శ్రీను అనే దంపతులు మొదటి లిస్టులో తమ పేరు ఉన్నప్పటికీ, డబల్ బెడ్ రూం 7 ఇండ్లు ఖాళీగా ఉంటే. తమకు ఇల్లు కేటాయిస్తామని గ్రామంలో కొందరూ నాయకులు ఐదేండ్ల నుంచి చెబుతూ వస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాత్రికిరాత్రి డబ్బులు దండుకుని ఆస్తులు ఉన్నవారికి సైతం డబల్ ఇండ్లు పంచారని ఆరోపించారు. తమ కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములమని ఉండటానికి తనకు గూడు లేదని వాపోయారు.ఇతరుల దగ్గర డబ్బులు దండుకుని ఆస్తులు ఉన్నవారికి సైతం డబల్ ఇండ్లు కేటాయించారనిఆరోపించారు. తమ కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములమని పలు మార్లు వేడుకున్నా ఫలితంలేదని అన్నారు. ఇల్లు తమకే కేటాయించాలని,లేదంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇంట్లోకి వెళ్లి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరు కుని ఉన్నతాధికారులతో సమీక్షించి న్యాయంచేస్తామని నిరసన విరమింపజే శారు.

స్వచ్ఛత వైపు జిల్లాను నడిపించాలి : డీఆర్‌డీఓ



నవతెలంగాణ-సుబేదారి

స్వచ్ఛత వైపు హనుమకొండ జిల్లా ను తీసుకెళ్లాలని, స్వచ్ఛత, పరిశుభ్రత అనే ది నిరంతర ప్రక్రియ అని జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి మేన శ్రీను అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, హ్యూమన్ రైట్ డేలో భాగంగా మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ లోని డిఆర్డిఏ కార్యాలయంలో 100 శాతం మరుగుదొడ్లు ఉపయోగించిన లబ్ధిదారులను గుర్తించి సన్మానించారు. స్వచ్ఛత అనేది నిరంతర ప్రక్రియ మరుగుదొడ్లు, తడి చెత్త పొడి చెత్త పైన ప్రజలు అవగాహన కలిగి సక్రమంగా ఉండాలని అన్నారు. స్వచ్ఛత వైపు హనుమకొండ జిల్లాను తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి సూపరింటెండెంట్‌లు శ్రీనివాస్, స్వామి, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

శోభన్ ఎంపిక అభినందనీయం : ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



జాతీయస్థాయి టెన్నిస్, వాలీ బాల్ పోటీలకు గుగులోతు శోభన్ ఎంపిక కావడం అభినందనీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు అన్నారు. ఇటీవలే జనగామలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో మండలంలోని మల్లంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి గుగులోతు శోభన్ ఎంపిక కావడంతో మంగళవారం దయాకర్‌రావు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, నాయకులు ఘనపురం సురేష్, పోశాల వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అవివేకం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పెద్ద పండుగ అని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో బతుకమ్మ లేకపోవడం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అవివేకమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం మండలంలోని దర్దేపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేకగా నిలిచేందుకు బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలో ఏర్పాటు చేశారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కాదని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో బతుకమ్మను ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, నాయకులు ఘనపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రైతాంగానికి సాగునీరు అందించేందుకు చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ న సందర్శించి పనులను పరిశీలించారు. ఇప్పటికైనా రిజర్వాయర్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు దష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సౌడ రమేష్, శోభనబోయిన శివరాజ్, పూసాల శ్రీమాన్, సుంకరనేని కొటేశ్వర్, మోడేపల్లి సోమన్న, కడుదుల నిరంజన్‌రెడ్డి, దొంగరి మహేందర్, శ్రీకాంత్, సంపత్, వేల్పుల దేవరాజ్, పబ్బ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గోపా మండల అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-ఐచ్చన్నపేట

గోప మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందీప్‌ను మండల పరిధిలోని పలు పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలోజిల్లా సందీప్, గుర్రపు బాలరాజు, అల్వాల నర్సింగరావు, జంగిడి సిద్ధులు, కొండ హరికిషన్, కంటెంకరుణాకర్, ఎద్దునాగయ్య,శ్రీనివాస్, షబ్బీర్, జావిద్ ఉన్నారు.

పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మినీ కాన్ఫరెన్స్ హల్ లో మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించామన్నారు. ఇప్పటికే ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రదర్శించామని వివరించారు. జిల్లాలో మొత్తం 283 గ్రామ పంచాయతీలు, 2576 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 2576 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని తెలిపారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉదయం 11 గంటలకు ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరిస్తారని, ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటిస్తారని చెప్పారు.

ఈ సమావేశం లో డీపీవో స్వరూప, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి భాస్కర్, బిఆర్ ఎస్ నుండి రవి, బిజెపి నుండి విజయభాస్కర్, సిపిఎం ప్రతినిధి ప్రకాష్, బిఎస్పి నుండి చంద్ర శేఖర్, టిడిపి నుండి హరికష్ణ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

కడిపికొండ దళిత కాలనీలోని పాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కాజీపేట మండల తహసిల్దార్ బావుసింగ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట నిర్వాహకురాలిని పలు ప్రశ్నలు అడిగి, బియ్యం నిల్వలు, వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. వారానికి మూడు గుడ్లు ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన రికార్డ్స్ ను తనిఖీ చేసి తగిన సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఉర్దూ మీడియం పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయులు సిరాజ్ బేగం, వంట నిర్వాహకురాలు లలిత, ఫైమా విద్యార్థులు పాల్గొన్నారు.

వరంగల్

టైపిస్ట్ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్రంలోనీ టైపిస్ట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టైప్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మసూద్‌అలీ అన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లో మంగళ వారం పత్రికా విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం టైపిస్ట్ పోస్టులు వివిధ శాఖలలో ఖాళీ ఉన్నప్పటికి టైపిస్టు పోస్టులను భర్తీ చేయకుండా టైపిస్టు నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల పైచిలుకు టైపిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం టైపిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. టైపిస్టులు చాలావరకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. అందువల్ల టైపిస్టు నిరుద్యోగులకు నోటిఫికేషన్ వేసి, పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రసాద్, ఉమాశంకర్, నరేశ్, క్రాంతికుమార్, కబీర్ నవాజ్, రాకేశ్, మహేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11, 12న సీఎం కప్ పోటీలు నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

సీఎం కప్ టోర్నమెంట్ పురస్కరించుకొని జరుగుతున్న ఆటల పోటీలలో భాగంగా 11న(నేడు) హనుమకొండ మండలానికి సంబంధించినటువంటి వార్డుల క్రీడాకారులకు, 12న కాజీపేట మండలం వార్డుల క్రీడాకారులకు పోటీలు నిర్వహిం చనున్నట్లు డిప్యూటీ కమిషనర్ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున క్రీడాకారులు అందరూ తమతమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. జేఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న ఈపోటీలను సీఎం కప్ కన్వీనర్ మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈనెల12 సాయంత్రం బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ లో మంగళవారం సంపెల్లి శోభ-పరమేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ, కలషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, నాయకులు బాల్లె వెంకటరాజు, బూర శ్యామ్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శారీరక మానసిక వికాసం



నవతెలంగాణ-చెన్నారావుపేట

క్రీడలతోనే శారీరక, మానసిక వికాసం పెంపొందుతుందని తహసిల్దార్ ఫణి కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో లోని సిద్ధార్థ హై స్కూల్ లో సీఎం కప్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ , ఎంపీడీవో శ్రీవాణి, ఎస్సై రాజేష్‌రెడ్డి, ఎంఈఓ బైరి సరళ, సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి, జిల్లా పరిశీలకులు లింగమూర్తిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామీణ యువతలో సామూహికతను, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణలో మండల స్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. గ్రామాల్లోని యువత శారీరక వికాసం కొరకు ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు క్రీడలతో క్రమశిక్షణ

ఇరిగేషన్ డీఈ నాగమణి



నవతెలంగాణ - రాయపర్తి

యువత క్రీడల్లో పాల్గొంటే క్రమశిక్షణ వస్తుందని అదే భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఇరిగేషన్ డీఈ నాగమణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈ నాగమణి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చున్నారు. సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్‌నాయక్, ఎంఈఓ నోముల రంగయ్య, ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఇల్లంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, నాయకులు మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, భూక్య సమ్మయ్య, బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండీ. అఫ్రోజ్, రమేష్, ఎండీ.ఉస్మాన్, పీరని ప్రవీణ్, చిర్ర శ్రీధర్, రఫీ, రామ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో మంగళవారం నుండి మూడు రోజుల పాటు మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు స్థానిక అధికారులు కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నీరజ, ఎంపీడీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ టి.వెంకటస్వామి, మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎస్సై బి.ప్రవీణ్‌కుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పాక రమేష్ బాబు, జిల్లా క్రీడల పరిశీలకులు అనిల్ కుమార్, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయాలు

మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ తల్లి యొక్క రూపురేఖల్ని మార్చి తెలంగాణ అస్తిత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తొర్రూరు మాజీ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కాలు నాయక్, చామకూరి ఐలయ్య, కర్నే నాగరాజు, రాయిశెట్టి వెంకన్న, మయూరి వెంకన్న, తూర్పాటి రవి,పేర్ల జంపా భూసాని ఉప్పలయ్య, దామోదర్‌రెడ్డి, ధరావత్ బాలునాయక్, జనార్ధన్, రాజు, దేవేందర్‌రావు, మంగళంపల్లి ఆశయ్య, రాయిశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం..











గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-మరిపెడ

సీఎం కప్-2024 మరిపెడ మండల స్థాయి జూనియర్, సబ్ జూనియర్ అండ్ సినియర్ క్రీడా పోటీలు మరిపెడ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు క్రీడా జ్యోతిని వెలిగించి గ్రౌండ్ అంతా కలియదిరుగుతూ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ పాల్గొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. వారితో పాటు ప్రత్యేక అతిథులు మరిపెడ మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో విజయకుమారి, ఎంఈఓ అనితాదేవి మరిపెడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ రామ్మోహన్ బయగాని, మరిపెడ మండలం పీడీ రాజకుమారిలు ఉన్నారు. ఈసీఎం కప్ 2024 రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7 నుండి జనవరి 2 వరకు కొనసాగుతాయి. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహం కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు డిసెంబర్ 7 నుండి 8 గ్రామస్థాయిలో, డిసెంబర్ 10 నుండి 12 మండల స్థాయిలో, డిసెంబర్ 16 నుండి 21 జిల్లా స్థాయిలో వివిధ క్రీడలపై పోటీలునిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మరిపెడ మండలంలో నేడు కబడ్డీ వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించడం జరిగిందని. ఇట్టి పోటీలను పీఈటీలు రామ, శ్రీనివాస్, రాంబాబు, స్వప్న, శ్రీకాంత్, రవి, రవీందర్, సుమన్, శ్రీహరి మొదలగువారు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండల కేంద్రంలోని స్థానిక జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ దేవేంద్ర చారీ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం సీఎం కప్ క్రీడలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంవత్సర కాలంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్పు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్సై తిరుపతి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహశీల్దార్ విజయ, సింగిల్ విండో డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నాగమణి, నర్సయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండ నాగరాజు, ఐఎన్‌టీయూసీ మండల ఉపాధ్యక్షుడు బరిగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల స్థాయి సీఎం కప్ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ నందు మంగళవారం ఎంపీడీవో జె.క్రాంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జి.హరిప్రసాద్, ఎంఈవో కాలేరు యాదగిరి, పాఠశాల హెచ్ఎం సీహెచ్. వెంకటరమణ, నర్సయ్య, పోలేపాక వెంకటరెడ్డి, పీడీలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, డి.విజయ్ చందర్, పద్మ, ప్రణయ్ ప్రభు, పీఈటీలు రవి, మధు, లలిత, తారక స్రవంతి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు. మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 20 న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎంపీడీవో వేణుమాధవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎస్సై క్రాంతి కిరణ్, ఎంఈవో బుధారపు శ్రీనివాస్, పీఈటీలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ:

మండల స్థాయిలో జరిగే సీఎం కప్ ఆటల పోటీలు మంగళ వారం గిరిజన ఆశ్రమ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో సీఎం కప్ మండల కన్వీనర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ పాల్గొని వాలీబాల్, పరుగు పందెం పోటీలు ప్రారంభోత్సవం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో గెలిచే క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, హై స్కూల్ హెచ్ఎం ధరావత్ సారయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్, స్పోర్ట్స్ ఆర్గనైజర్లు సుంచ కొమ్మాలు, వట్టం సుమలత, వెల్దండి మాధవి, రజిత, ఇర్ప దేవేందర్, కోచ్‌లు ధనాజీ, సుధీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మాట ఇచ్చిండ్రు... బరాబర్ రుణమాఫీ చేయాలే..

రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఓట్ల కోసం మాట ఇచ్చిండ్రు.. బరాబర్ రుణమాఫీ జేయాలని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నామామాత్రంగా రుణమాఫీ చేసి రైతులను అరిగోస పెడుతుందని విమర్శించారు. మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తొర్రూర్, కేసముద్రం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, గాయపు జయపాల్ రెడ్డి, జాటోత్ అరుణ హరిశ్చంద్‌నాయక్, ఎంపీటీసీలు పింగిలి శ్రీనివాస్, మంగ్య నాయక్, రైతు కోఆర్డినేటర్ మంగ్య నాయక్, మధ్యల సుధాకర్, గుండ్లపల్లి దేవేందర్, గుగులోతు నరేందర్, ఉమాగాని మల్లయ్య పరుపాటి దేవేందర్‌రెడ్డి, పప్పుల వెంకన్న, భూక్య నాయకులు రాజన్న, కుమారస్వామి, మహేందర్, మనోజ్ వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా అప్రెంటిషిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని నిరుద్యోగులు ఈ నెల 11 వ తేదిన సికింద్రాబాద్ లో జరిగే నిరుద్యోగ జాబ్ మేళా అప్రెంటిషిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్, కార్యనిర్వాహక సంచాలకులు కె.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్టుమెంటు అఫ్ టెక్నాలజీ ఎడుకేషన్ తెలంగాణ వారు సికింద్రాబాద్ లోని సర్దార్ పటేల్ కాలేజీ లో నిరుద్యోగ జాబ్ మేళాను ఉదయం9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఇట్టి జాబ్ మేళాకు సం.2020-2024 సంవత్సరంలో పాసైన ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, ఫార్మసీ, టెక్నికల్ వారు అర్హులని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు 9849828586, 8185909695 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం మూర్ఖత్వం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:

చారిత్రాత్మక నేపథ్యం కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మలు అన్నారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ శ్రేణులు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌సంజయ్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, జ్ఞానేశ్వరచారి, పసులేటి వెంకటరామయ్య, చిలుక భిక్షపతి, మాజీ సర్పంచ్‌లు సాయిలు, బాలు నాయక్, హేమాని, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్, వెంకటరెడ్డి, కూకట్ల వీరన్న, సీతారాంనాయక్, నిమ్మల విజయ, రైతు కో-ఆర్డినేటర్ కృష్ణారెడ్డి, మొగలగాని హరీష్, రాసాల సమ్మయ్య, గిరగాని ఐలయ్య, ఎర్రసాని రామ్మూర్తి, అనుదీప్, గిరగాని, రవి, ప్రవీణ్, సోమయ్య యాకన్న తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం:

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి వేరే విగ్రహం పెట్టినందుకు నిరసనగా మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ప్రభుత్వం పై ఒత్తిడి తేవకుండా వారి ఆలోచనాలను మార్చడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అంగోతుశ్రీకాంత్ నాయక్, మండల నాయకులు ఎనుగుల ఐలయ్య, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, జరుపుల శ్రీను నాయక్, బైగల్ల వీరబాబు, దారావత్ శివాజీ, రేఖ యాకయ్య, గుగులోతు గిరిబాబు, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

నల్లు సుధాకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి



నవతెలంగాణ-కురవి

దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగాయని, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి విమర్శించారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కురవి మండల కేంద్రంలోని నేషనల్ హైవే రోడ్డు పై మంగళవారం భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కురియాల వీరన్న మల్లమ్మ వెంకటమ్మ నాగమణి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ఆపార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల రమేష్ అనారోగ్యంతో మతిచెందారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్తినేని సోమన్న, గౌరవ అధ్యక్షుడు ఎండీ ముక్తర్ పాషా, కన్నె సతీష్, సంపత్, చెరుకు సత్యం, చింతల యాకయ్య, చింతల రామకృష్ణ, చింతల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ



ఈ నెల 15న కొత్తగూడలో జరిగే కొత్తగూడ, గంగారం మండలాల పీవైఎల్ నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయాలని కోరుతూ తాళ్లపల్లి ప్రభాకర్ ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ కొత్తగూడ, గంగారం మండలాల నిర్మాణ జనరల్ బాడీకీ అన్ని గ్రామాల నుండి యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ నాయకులు ఈసం రామస్వామి, భూక్య స్వామి, బిచ్చు, అనిల్, దేవేందర్‌లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని మార్చడం అనైతికం

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ -మరిపెడ



తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో ఆనాటి మేధావులు, కవులు, ఉద్యమకారులు, అన్ని పార్టీల నేతలు కలిసి తెలంగాణ తల్లి విగ్రహ నమూనా రూపొందించడం జరిగిందని, నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అనైతికమని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ఉద్యమకారులు, మేధావులు వారి అభిప్రాయాలు ప్రజల అభిష్టాల మేరకు రూపొందించిన చారిత్రాత్మక నమూనాలను మార్చడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, గుగులోతు వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ను మాణిక్యం, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్, వార్డ్ కౌన్సిలర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

నవతెలంగాణ-కొత్తగూడ



మండల భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత పనులు పక్కకు పెట్టి మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీల మీద దృష్టి సారించాలని హితవు పలికారు. ఈకార్రమానికి కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు బాణోత్ సుగుణ కిషన్‌నాయక్, పుల్సం నారాయణ,అ జ్మీరా రజిత రమేష్ నాయకులు, కార్యకర్తలు పల్గొన్నారు.

పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం కల్వల గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడలకు నట్టల నివారణ శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈశిబిరానికి మండల పశువైద్య అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డుద్వారా ఋణం పొందుటకు పాడి పశువులు, జీవాలు కలిగిన రైతులు దరఖాస్తులు స్థానిక పశువైద్యఅధికారికి సమర్పించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరంలో పశువులు రాగా 43ఎదుకు రాని 38దూడలకు నట్టల నివారణ మందులు, కాల్షియం లవణ మిశ్రమం ఇవ్వడం జరిగిందని, 7గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, 2 కృత్రిమ గర్భధారణలు చేయడం జరిగిందన్నారు. ఈశిబిరంలో మహబూబాబాద్ ఏరియా గోమాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, స్థానిక గోపాలమిత్రలు, కె.ఉప్పలయ్య, పి యాకంబ్రం, సుధాకర్ , ఎస్‌కే.సుభాని గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వసతి గృహాల్లో వంటలు ఉండే నాలుగో తరగతి సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, వంటశాల పరిశుభ్రత పాటించాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగపాణిలు అన్నారు వసతి గృహ అధికారులకు, వసతి గృహ నాలుగో తరగతి సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత, గృహ పరిశుభ్రత నిర్వహణ శిక్షణ శిబిరం మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర సాంఘీక సంక్షేమ వసతి గృహంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆదేశానుసారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగపాణి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, పురుషోత్తం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ మహేశ్వరి, వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి, దీపిక, సూపర్‌వైజర్ పుష్పలీల, ఎఎన్ఎం ఉమారాణిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రూ.పదివేల ఆర్థికసాయం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986- 87 బ్యాచ్ పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు రామ సహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో ప్రస్తుతం 2024-2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు సాయంత్రం వేళలో స్నాక్స్ అందించుటకు రూ.పదివేలను విరాళంగా అందజేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్ బాబు పూర్వ విద్యార్థులు మేకల కృష్ణయ్య బొక్క వెంకట రెడ్డి, బెల్లంకొండ యాకయ్య, రాచకొండ రమేష్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, సోహెన్‌బీ, కాసం శ్రీనివాసరావు, వి.తిరుపతి, అల్లి సతీష్ కుమార్, సోమేశ్వర్ ఝాన్సీ, మల్లారెడ్డి, యుగంధర్, కవిత, విద్యార్థినివిద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చలో బస్సు భవన్ జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవాణాలో ఉన్న బస్సుల సంఖ్యలు పెంచాలని డిమాండ్ తో సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11న ఛలో బస్సు భవన్ జయప్రదం చేయాలని ఆపార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. మంగళవారం మహబూబాబాద్‌లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ డిసెంబర్ 11న బస్సు భవన్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈసమావేశంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ బిళ్లకంటి సూర్యం, కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పింఢ్ల యాకయ్య ,డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, కందాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో బస్సు భవన్ జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవాణాలో ఉన్న బస్సుల సంఖ్యలు పెంచాలనే డిమాండ్ తో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 న ఛలో బస్సు భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మహబూబాబాద్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు. మంగళవారం తొర్రూర్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసమావేశంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఊడుగుల రాములు, సెగ్గం యాకయ్య, మండల నాయకులు బూర్గుల మోష, బంగారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | డిసెంబర్ 11 2024 | www.navatelangana.com

కోడి మంజులను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ,-ఖానాపురం



అనారోగ్య కారణం వలన ఇటీవల లొంగిపోయిన మాజీ మావోయిస్టు కోడి మంజులను మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధరావుపేట గ్రామంలో వారి ఇంటిలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 30 ఏళ్ల మావో జీవిత చరిత్రను వారు నెమరు వేసుకోవడంతో పాటు జీవితంలో ఎదుర్కొన్న సమస్యలను పార్టీ నాయకులతో పంచుకున్నారు. ఈకార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ ఎంపీటీసీ సుభాన్, బి.మాజీ సర్పంచ్, కాస ప్రవీణ్ కుమార్, బూస అశోక్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాకూబ్ పాషా, బందారపు శ్రీనివాస్, సీ హెచ్.వెంకటేశ్వర్లు, బంధువులు, గ్రామస్తులతో పాటు పలువురు పాల్గొన్నారు.



సామిల్ కార్మికుల జీతాలు పెంచాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

సామిల్ కార్మికుల జీతాల పెంపుకై పోరాడాలని ఎఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం గవిచెర్ల క్రాస్ వద్ద జాన్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న గన్నారపు రమేష్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. దేశ సంపదకు సృష్టికర్తలు కార్మిక వర్గమని ప్రధాని మోడీ గమనించాలన్నారు. సామిల్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని చెబుతూ కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి సగటున ఒక కుటుంబం బతకాలంటే నెలకు రూ.25నుండి 28వేలు అవసరమనే విషయాన్ని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో తాళ్లపల్లి జాన్‌పాల్, యాకయ్య, ఫయాజ్, మధు, శ్రీను, సాంబయ్య, రాజ్ కుమార్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయి

మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరాజన్



నవతెలంగాణ-నల్లబెల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహ సంబంధాలు పెరగడానికి ఎంతగానో ఉపయోగపడతాయని నల్లబెల్లి మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరాజన్ అన్నారు. మండలంలోని కాకతీయ బ్రిలియంట్ స్కూల్‌లో నిర్వహిస్తున్న కబడ్డీ, కోకో, వాలీబాల్ మండల స్థాయి సీఎం కప్ క్రీడలను మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరాజన్, ఎంపీడీవో నరసింహమూర్తి మంగళవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను మండలంలోని క్రీడాకారులు, పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా స్థయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపి అందులో ప్రతిభ కనబరిచిన వారిని సీఎం కప్ విజేతలుగా ప్రకటిస్తారన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీఓ రవి, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడాఅభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బోలోని పల్లి గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీపీ సునీత ప్రవీణ్ గౌడ్, పాలాభిషేకం నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సునీత ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉన్నప్పటికీ మరో విగ్రహాన్ని చేతిలో బతుకమ్మ లేకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కించపరిచే విధంగా తెలంగాణ తల్లి అని సచివాలయంలో ఏర్పాటుకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓ సిటీ స్టేడియంలో.. సీఎం కప్ పోటీలు ప్రారంభం..

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను వరంగల్ నగర పరిధి లో ఓ సిటీ స్టేడియంలో అధికారులు ప్రజాప్రతి నిధులు లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ జిల్లా పరిధి లో ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ పోటీలను ప్రారంభించినట్లు పోటీల బాధ్యులు, కాశిబుగ్గ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ నిర్వహణలో భాగంగా అర్బన్ లెవెల్ స్థాయిలో వరంగల్ ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి క్రీడా పోటీలను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. మూడు రోజులపాటు రెండు మండలాల స్థాయిలో గురువారం వరకు మూడు రోజులపాటు వివిధ క్రీడాంశాలలో క్రీడలను నిర్వహించుకోవడం జరుగుతుందని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలు విజయ వంతం కావడానికి సహకరించాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. క్రీడా పోటీలలో ప్రారంభ రోజైన మంగళవారం ఖో-ఖో వాలీబాల్ క్రీడాశాలలో పోటీలు ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్లు, అధికారులు, క్రీడాకారులతో పరిచయ కార్యక్రమ నిర్వహణ అనంతరం వివిధ జట్ల మధ్య పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని పెంపొందించడానికి ప్రజాప్రతినిధులు ఖో-ఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో పాల్గొని అలరించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్, గుండు చందన, అరుణ విక్టర్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌ఛార్జ్ సిపి రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ ఇతర సౌకర్యాలు కల్పించాలి

లక్ష్మీపురంలో బీడీ కార్మికుల సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ



బీడీ కార్మికుల సమావేశం వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపంలోని లక్ష్మీపురంలో పూల సరళ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఖాసీం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బీడీ కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. యజమానులు పదిరోజులు కూడా పని ఇవ్వడం లేదని, బీడీ సిగార్ చట్టం 1966 ప్రకారం నెలలో 26 రోజులు పని ఇవ్వాలని, పని ఇవ్వని రోజు కూలి కట్టివ్వాలన్నారు. కాని ప్రస్తుతం నెలలో పది రోజులు మాత్రమే పని ఇస్తూ అనేక రకాలుగా దోపిడీ చేస్తున్న లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఒంటరి మహిళలకు, వృద్ధులకు నెలకు రూ.4016 పెన్షన్ ఇవ్వాలని ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గన్నారపు రమేష్, బత్తిని సదానందం, తోట బుచ్చన్న, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం..

నవతెలంగాణ-చెన్నారావుపేట:

తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బీఆర్ఎస్ మండల నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించినట్లు బీఆర్ఎస్ యూత్ విభాగం మండల ఇన్‌ఛార్జ్ కంది కృష్ణ చైతన్యరెడ్డి, జెడ్పి మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీలుఅన్నారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, గ్రామ బిఆర్ఎస్.అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, మాజీ సర్పంచ్ సమ్మ నాయక్, మాజీ ఎంపీటీసీ ధరావత్ శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి నమిడ్ల సురేష్, సీనియర్ నాయకులు రాజలింగం, నర్మెట్ట సాంబయ్య, పోలేపల్లి రమేష్, మేకల సదయ్య, జంగిలి కిరణ్, మంద చిన్ను, జంగిలి రాజేష్, జంగిలి సతీష్, ములుక సాంబయ్య, బాలాజీ, అశోక్, దేవ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం జాతి అస్తిత్వ ఆత్మ గౌరవ ప్రతిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా రైతుబంధు మాజీ సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మండల రైతు బంధు మాజీ కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, పట్టణ రైతుబంధు మాజీ గ్రామ కోఆర్డినేటర్ జూలపల్లి దేవేందర్ రావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రంగు కుమార్, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, మండల యూత్ నాయకులు బూర శ్యామ్ గౌడ్, సోషల్ మీడియా నాయకులు బొట్ల భాస్కర్, రంగు కుమార్, నాగుల బాబు, పిట్టల రాజు, దండు అశోక్, బొట్ల శ్రీకాంత్, కొండా వెంకన్న, చిన్నపెల్లి శ్రీను, దేవేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మానవ అక్రమ రవాణకు పాల్పడితే చర్యలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని మనుషులను అమ్మడం లేదా కొనడం లాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్‌పెక్టర్ వెంకన్న హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మంగళవారం రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణా బాలల సంక్షేమం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్స్‌పెక్టర్ వెంకన్న మాట్లాడుతూ బాలలు ఏ విషయమైనా తల్లిదండ్రులతో పంచుకునే స్నేహపూర్వక వాతావరణం ఏర్పరచాలని, అపరిచిత వ్యక్తులతో చనువుగా ఉండకూడదని, మొబైల్ వాడకాన్ని తగ్గించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి కావలసిన నైపుణ్యాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ మాట్లాడుతూ బాల కార్మికులు గా మార్చడం యుక్త వయసులోకి వచ్చిన వారిని అనైతిక చర్యలకు దింపడం వంటివి ఎవరి దృష్టి కైనా వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సదస్సులు మానవ, అవయవ అక్రమ రవాణ, సైబర్ క్రైమ్, లైంగిక వేధింపులు, చైల్డ్ లేబర్ చైల్డ్ మ్యారేజ్ అంశాలపై అదేవిధంగా 1098, 100, 1930 టోల్ ఫ్రీ నంబర్ లపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు రాజు, పావని, క్రాంతి, ప్రభాకర్, భాగ్యలక్ష్మి రామారావు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ ఎజీఎల్, అనంతారం, గోపనపల్లి ఎజీఎల్‌లో వడ్లకొండ మీదుగా 220 కేవీ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా(బుధ, గురు) నేడు, రేపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పర్వతగిరి ఏడీఈ తిరుపతినాయక్ తెలిపారు. ఈఅంతరాయానికి రైతులు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.